
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి


బుధవారం 17, జనవరి 2024 16 పేజీలు


## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తా



16లో...

# ఎండుతున్న వరిపైరు
# ఆందోళనలో రైతన్న



- తగ్గిన భూగర్భ నీటి మట్టం
- యాసంగిలో తగ్గిన సాగు విస్తీర్ణం
- వరి పైర్లకు సోకిన పండాకు తెగులు
- సాగర్ నీటి విడుదలకు రైతుల డిమాండ్

2 లో..

**ప్రభాతవార్త, సూర్యాపేట:** యాసంగి వరి సాగు చేసిన రైతుల పరిస్థితి అడ కత్తెరలో పోక చెక్కలా తయారైంది. వరి పైర్లను ఎలా రక్షించుకుని పంట దిగుబడి పొందాలో పాలుపోని స్థితిలో రైతులు ఉన్నారు. సాగర్ ఎడమ కాలువ నీటిపై ఆశలు వదులుకుని బోర్లు, బావులు, చెరువులపై ఆధారపడి వరి సాగు చేసినప్పటికీ పరిస్థితులు అందుకు భిన్నంగా తయారవడంతో రైతులు అయోమయంలో పడ్డారు. వానాకాలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొన్న రైతులు యాసంగి అయినా కలిసొస్తుందేమోనని ఆశించగా నిరాశే ఎదురైంది.




16లో...

## సాకారం కాని సొంతింటి కల

ఆలేరు, జనవరి 16,ప్రభాతవార్త : దశబ్ధాలుగా సొంతింటి కోసం ఎదురుచూసిన పేదల ఆశలు కళలుగా మారుతున్నాయి. దశాబ్దాల కాలంగా పేదల డిమాండ్ మేరకు ఇళ్ళ పట్టాలు అందజేసిన అధికారులు ప్లాట్లను చూపడంలో నిర్లక్ష్యం వీడడం లేదు. దీంతో పేదల సొంతింటి కల నెరవేరని ధైర్యం ఆలేరు పురపాలికలోని బహదురుపేటలో నెలకొంది. లే అవుట్ చేసి ప్లాటులు చూపిస్తే అప్పు చేసైనా సొంత ఇంటిని నిర్మించుకుంటామని అధికారులు, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.

### భూసేకరణను
## త్వరితగతిన పూర్తిచేయాలి



2లో...

**జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

జిల్లాలో డిండి ఎత్తిపోథల పథకం కింద చేపట్టిన రిజర్వాయర్ ల భూసేకరణ, పునరావాస కేంద్రాల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్ తో కలిసి రెవెన్యూ, భూసేకరణ, ఇరిగేషన్ శాఖల అధికారులతో...



16లో...

## ప్రేమానురాగాలతో పల్లెలలో సంక్రాంతి సంబరాలు

**మునుగోడు,జనవరి 16, ప్రభాతవార్త:** పట్టణాలలో కంటే పల్లెలలో ప్రజలు ప్రేమానురాగాలతో పల్లెలలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో జడ్పిటిసి నారబోయిన స్వరూపారాణి రవి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లక్ష్మి దంపతులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు అందించేందుకు కృషి చేయాలి



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 16 ప్రభాతవార్త

పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య తన అనుచరబృందంతో కలిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమంకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ప్రకటించిందని త్వరలో అన్ని హామీలను అమలుచేసి పేద వర్గాల్లో సంతోషాన్ని నింపుతామన్నారు. అర్హులైన పేదలను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందేలా నాయకులు, కార్యకర్తలుకృషి చేయడంతోపాటు పార్టీ అభివృద్ధికి పనిచేయాలని కోరారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులకు, పార్టీలోచేరిన నాయకులకు అందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, యువ నాయకులు శివరాంయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతులజ్ఞానయ్య, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొట్టెముక్కల రాములు, కాంగ్రెస్‌పార్టీ బూత్ కన్వీనర్ పాశం కోటమ్మ, పాలడుగు వెంకటేశ్వర్లు, చిలకబత్తిని జయరాజు, బొల్లెద్దు నారాయణ, లక్ష్మయ్య, దాసరి రాములు, ఉండేటి కిశోర్‌లు పాల్గొనగా ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో పాలడుగు రాజు, బండి భాస్కర్, గొర్రె వీర బాబు, రెంటాల నర్సయ్య, దగ్గుబాటి దీవెనకుమార్, అశోదు శ్రీను, గొట్టెముక్కల శ్రీనివాస్, మన్యం వీరబాబు, మన్యం వీరాంజి, మాదుగుల దశరథ, మర్సకట్ల క్రాంతికుమార్, బెస్త హరీష్, సిగినం నాగరాజు, సిగినం నర్సయ్య, సిగినం ఆదెమ్మ, పొక్కిలి ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో జాప్యంతో ఇక్కట్లు

నడిగూడెం, జనవరి 16 ప్రభాతవార్త

మండలంలోని రత్నవరం నుండి తెల్లబెల్లి గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణంలో జాప్యం చేస్తుండడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ద్విచక్రవాహనాలు సైతం రోడ్డుపై ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. రోడ్డును తవ్వి వదిలేయడంతో కంకర తేలింది. నిర్మాణంలో జాప్యం చేస్తుండడంతో రోజు రోజుకు ప్రజల ఇబ్బందులు పెరుగుతున్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. నిత్యం ఈ రహదారి గుండా మండలంలోని వివిధ గ్రామాలకు వందల సంఖ్యలో వాహనాలు రవాణా సాగిస్తుంటాయి. కోదాడకు కూడా ఈ రహదారి గుండానే వాహనాలు వెళ్లి వస్తుంటాయి. ఈ క్రమంలో రహదారి అధ్వాన్నంగా తయారవడంతో ప్రజలకు పాలుపోని పరిస్థితి నెలకొంది. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గత నాలుగైదు మాసాలుగా రహదారిపై ప్రయాణం ప్రాణాంతకంగా మారింది. పలువురు ద్విచక్రవాహన చోదకులు కింద పడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. మరిన్ని ప్రమాదాలు జరగక ముందే రోడ్డు నిర్మాణ పనులు పూర్తిగావించాలని ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా వేణుగోపాలపురం నుండి క్రాస్‌రోడ్డు వరకు బిటి రోడ్డు గుంతలయంగా మారింది. ద్విచక్రవాహన చోదకులు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వెంటనే రోడ్డు మరమ్మత్తులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



పెద్దఅడిశర్లపల్లి, జనవరి13, ప్రభాతవార్త:

మండలంలోని మాదాపురం గ్రామపంచాయతీ చెందిన రమావత్ శ్రీధర్ మృతి చాలా బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు, మంగళవారం నాడు మండలంలోని మాదాపురం గ్రామంలోని రమావత్ శ్రీధర్ మృతదేహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగఢ సానుభూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ యల్లగ్గరి వల్లపురెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్, ఇన్చార్జ్ చైర్మన్ ముచ్చర్ల శ్రీకాంత్‌యాదవ్, రమావత్ జగన్, బుర్రి గురవయ్య, ముచ్చర్ల సత్యనారాయణ, అంకులు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణను త్వరితగతిన పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

జిల్లాలో డిండి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన రిజర్వాయర్ ల భూసేకరణ, పునరావాస కేంద్రాల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్ తో కలిసి రెవెన్యూ, భూసేకరణ,,ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లోడిండి ఎత్తి పోతల పథకం కింద చేపట్టిన సింగ రాజు పల్లి, చింతపల్లి, డిండి మెయిన్ కెనాల్, కిష్టరాయిని పల్లి, శివన్న గూడెం, గొట్టిముక్కల రిజర్వాయర్ ల భూసేకరణ, పునరావాస కేంద్రాల ఏర్పాటు పనుల ప్రగతి పై సమీక్షించారు. ఏ.యం.ఆర్.పి. లో బాగంగా చేపట్టిన పెండ్లిపాకల, ఉదయ సముద్రం, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ భూ సేకరణ, పునరావాస పనులు పై, అంబా భవాని, అయిటి పాముల, కాళేశ్వరం, పోగిళ్ల ఎత్తి పోతల పథకం పనుల ప్రగతి పై సుదీర్ఘంగా సమీక్షించారు. డిండి ఎత్తి పోతల పథకం సంబంధించి నిర్వాసితులపునరావాస కల్పన కు పి.డి.నోటిఫి కేషన్ జారీ చేయాలని ఆర్.డి. ఓ దేవరకొండ ను ఆదేశించారు. ఉదయ సముద్రం కెనాల్ పెగ్ మార్కింగ్ పనులు వేగవంతం చేయాలని సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.ని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు రవి, దామోదర్ రావు, శ్రీరాములు, ఇరిగేషన్ ఈ ఈ లు యాదన్ కుమార్, రాములు, యల మందయ్య, శ్రీధర్ రావులు, బ్బిఐ ఈ ఈ బుచ్చయ్య, యూనిట్-1 ఆఫీసర్ లీల, సూపర్ ఇంటెండెంట్ లు హేమలత, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి



అనంతగిరి, జనవరి 16 ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదినం సందర్భంగా రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సోమవారం ఎంపిపి చుండూరు వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మెయిన్ కెనాల్ నుండి వాయిలసింగారం ఊర చెరువుకు ఫీడర్ ఛానెల్ ఏర్పాటు చేయాలని, దీంతో చెరువు ఆయకట్టు కింద ఉన్న 600 ఎకరాలకు నీరందించాలని, 300 మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఫీడర్ ఛానెల్ లేకపోవడం వలన 500 ఎకరాలకు ఉన్న ఈ ఊర చెరువు వర్షధారం మీద ఆధారపడాల్సి వస్తుందన్నారు. ఎస్సీ వారికి ఇచ్చినటువంటి 60 ఎకరాల రేగళ్ల భూములకు సింగారం చెరువు నుండి లిఫ్టు ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

## ఎండుతున్న వరి పైరు ఆందోళనలో రైతన్న

వానాకాలంలో పంట దిగుబడి తగ్గి రైతులు నష్టపోగా యాసంగిలో సైతం అవే పరిస్థితులు వెంటాడుతుండడంతో రైతులు పైర్లను కాపాడుకునేందుకు శత విధాలా ప్రయత్నిస్తున్నారు. పరిస్థితులు మాత్రం అనుకూలించడం లేదు. ఈ యాసంగిలో ప్రధానంగా బోర్లు, బావులు, చెరువులపై రైతులు ఆధారపడి వరి సాగు చేశారు. రోజు రోజుకు భూగర్భ నీటి మట్టం అడుగంటడంతో సాగు చేసిన వరి పైర్లకు నీరందడం లేదు. ఒక ఎకరానికి నీరు పారడం కష్టంగా మారింది. తిరిగి నీరు ఊరేంత వరకు రైతులు ఎదురుచూడాల్సి వస్తుంది. అప్పటికీ ముందస్తుగా పరిస్థితులను గమనించిన రైతులు నాలుగు, ఐదు ఎకరాలు కలిగిన వారు కేవలం రెండు, మూడు ఎకరాలు మాత్రమే ఈ యాసంగిలో వరి సాగు చేశారు. ఉన్న ఎకరాలన్నీ సాగు చేస్తే నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. అయినప్పటికీ వర్షాభావ పరిస్థితులు వెంటాడడం రైతులను తీవ్ర ఆవేదనకు గురి చేస్తుంది. ఎకరానికి సుమారు రూ. 20 వేల వరకు పెట్టుబడి పెట్టారు. దీనికి తోడు కొత్తగా బోర్లు, వ్యవసాయ బావులను నిర్మించుకుని సాగు చేసిన వరి పైర్లకు నీటి సౌకర్యం కల్పించుకున్నారు. ఈ క్రమంలో వేలాది రూపాయలు ఖర్చు చేసి బోర్లు, బావులు నిర్మించుకున్నప్పటికీ భూగర్భ నీటి మట్టం తగ్గడం వారిని కోలుకోని దెబ్బ తీసింది. బోర్లు, బావులకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. వెదజల్లే పద్దతిలో, నాట్లు వేసే పద్దతుల్లో ఈ యాసంగిలో రైతులు వరి సాగు చేశారు. ఈ నేపధ్యంలో నాట్లు వేసే పద్దతిలో సాగు చేసిన వరి పైర్లకు పండాకు తెగులు సోకింది. తెగులు నివారణకు రైతులు వివిధ రకాల మందులను పిచికారీ చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించి మందులను పిచికారీ చేసినప్పటికీ పండాకు తెగులు అదుపులోకి రావడం లేదు. వాతావరణంలో మార్పు ఫలితంగానే తెగులు సోకుతుందని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరిస్తూ సలహాలు, సూచనలు ఇస్తున్నారు. రాత్రి వేళల్లో ఉష్ణగతలు తగ్గడం, విపరతమైన పొగ మంచు కారణంగా పండాకు తెగులు సోకుతుందని రైతులు పేర్కొంటున్నారు. దీంతో పెట్టుబడి కూడా పెరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ నీటిని విడుదల చేస్తే తప్ప వరి పైర్లు ఎండిపోకుండా కాపాడుకోవచ్చని ఆశించిన పంట దిగుబడి పొందవచ్చని రైతులు అంటున్నారు. సాగర్ ఎడమ కాలువ కింద కూడా పూర్తి స్థాయిలో వరి సాగు చేయలేదు. వేలాది ఎకరాలు బీళ్లుగా ఉన్నాయి. నెలలో పది రోజుల పాటు నీరు విడుదల చేస్తే వరి పైర్లు ఎండిపోకుండా కాపడుకుని పంట దిగుబడి వ ందవచ్చని భావిసున్నారు. నీటి విడుదల విషయమై రైతులు, ప్రజాప్రతినిధులు రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వివరించారు. సాగర్ ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తక్కువగా ఉండడంతో నీరు విడుదల చేయలేని పరిస్థితి నెలకొంది. కనీసం తాగు నీటి అవసరాల నిమిత్తమైనా నీరు విడుదల చేస్తే కొంత మేరకు ప్రయోజనం కలుగుతుందని రైతులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఏమి చేస్తుందో వేచి చూడాల్సిందే. ఇదిలా ఉండగా ఈ యాసంగిలో రైతుబంధు పెట్టుబడి సహాయం ఎకరం, రెండు ఎకరాలు ఉనన రైతులకు మాత్రమే ప్రభుత్వం అందజేసింది. మిగిలిన రైతులు స్వంత పెట్టుబడి పెట్టుకుని యాసంగి వరి సాగు చేసిన సంగతి తెలిసిందే. ఐదెకరాలు దాటిన రైతులకు యాసంగి రైతుబంధు పెట్టుబడి సాయం వస్తుందనే నమ్మకం లేదు. ఈ క్రమంలో మరింత నష్టపోతున్నామని వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ రోజు రోజుకు భూగర్భ నీటి మట్టం అడుగంటుతుండడంతో వరి పైర్లు ఎండిపోతున్నాయి. సాగు నీటి సౌకర్యం లేక పంట దిగుబడి కూడా వస్తుందనే నమ్మకం కలగడం లేదు. దేశానికి వెన్నుముక అయిన రైతాంగం పరిస్థితిని అర్థం చేసుకుని సాగర్ ఎడమ కాలవ నీటిని విడుదల చేసి వరి పైర్లు ఎండిపోకుండా కాపాడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన బల్మూరి వెంకట్‌కి హార్దిక శుభాకాంక్షలు

### ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దారం మహేష్

పెద్దఅడిశర్లపల్లి, జనవరి13, ప్రభాతవార్త:




ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికైన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్‌ను నియమించడం చాలా సంతోషకరమని జిల్లా ఎన్ఎస్‌యుఐ ప్రదాన కార్యదర్శి దారం మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు, మంగళవారం నాడు వారిని ప్రత్యేకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన కొట్లాడి ఎన్నో త్యాగాలు చేసిన నిజమైన నాయకుడికి పలితం దక్కిందని అన్నారు, ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన ఏఐసీసీకి మరియు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలకు ప్రత్యేకమైన దన్యవాదాలు తెలిపారు,

# అందరికి ఆదర్శంగా....ఈ..స్నేహం..

## – ఆపదలో అండగా....కష్టాల్లో ఆసరాగా...

గరిడేపల్లి,జనవరి 16 ప్రభాతవార్త

చిన్నప్పుడు చిగురించిన స్నేహం...పెద్దయ్యాక కూడా మరువలేదు...తరగతి గదుల్లో అల్లర్లు, ఆటలు,పాటలతో మొ దలయిన వారి స్నేహం... నేడు ఆదర్శంగా నిలిచింది...నేడు ఎవరికి వారే సెటిల్ అయినప్పటికి చిన్ననాటి స్నేహితులను ఎవరిని మరిచిపోలేదు.....అంతేకాక తమ స్నేహితుల కుటుంబాలు వారి కుటుంబ పరిస్థితులపై అందరు ఆరా తీయటం ప్రారంభించారు....అందరి పరిస్థితులు తెలిసిన అనంతరం ఆయా కుటుంబాలకు అండగా వారి భవిష్యత్తుకు బాసటగా నిలిచే దిశగా తమ స్నేహాన్ని నిలిపారు...ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండటమే కాక ఆర్థికసహాయాన్ని అందించి వారి కష్టాల్లో పాలుపంచుకుంటు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు... గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో విద్యోదయ పాఠశాలలో చదివిన 2011-12 బ్యాచ్ విద్యార్థులు ఆదర్శ స్నేహానికి మరోపేరుగా నిలుస్తున్నారు. పొనుగోడు గ్రామంలో తమతో పాటు చదివిన నవ్య అనే స్నేహితురాలుకు చిన్ననాటి స్నేహితులంతా అండగా నిలిచారు. నవ్యను కోదాడు శివారులోని అమీనాబాద్‌కు చెందిన మల్లేపల్లి భా స్కర్‌కు ఇచ్చి వివాహం చేశారు. ఇటీవల నవ్య భర్త భాస్కర్ అనారోగ్యంతో చనిపోయాడు. చిన్నవయస్సులోనే భర్తను కోల్పోయి ఇద్దరు చిన్నపిల్లలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతుంది. ఈవిషయాన్ని నవ్య స్నేహితులందరు



తెలుసుకుని ఆమెకు 40వేల రూపాయల ఆర్థికసహాయం అందించారు. అంతేకాక నవ్య కుటుంబానికి మేమంతా అండగా ఉంటామని తెలిపారు. ఈసందర్భంగా మిత్రులందరు మాట్లాడుతు చిన్నప్పుడు కలిసి చదువుకోవటమే కాదు కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరికి ఒకరు తోడుగా అండగా నిలవాలన్నారు. స్నేహం అంటే సంతోషాన్ని మాత్రమే పంచుకోవడం కాదని కష్టాల్లో వారికి అండగా నిలవటమే నిజమైన స్నేహమని తెలిపారు. వీరంతా మంగళవారం నవ్య కుటుంబాని న్ని కలిసి ఈ ఆర్థికసహాయాన్ని అందచేశారు. కార్య క్రమంలో నవ్య చిన్ననాటి మిత్రులందరు పాల్గొన్నారు.

# కమ్యునిస్టు నాయకులు సాయిలు మృతి

గరిడేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త



మండలంలోని వెలిదండ గ్రామానికి చెందిన సీనియర్ కమ్యునిస్టు నాయకులు ఆదూరి సాయిలు మంగళవారం మృతి చెందాడు. ఈసందర్భంగా అణగారిన వర్గాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాంసైదులు మాట్లాడుతు ఆదూరి సాయిలు మృతి పేద వర్గాలకు తీరని లోటన్నారు. కష్టాలు ఎన్ని ఉన్న పేద ప్రజలకు,బహుజన వర్గాలకు అండగా సాయిలు నిలిచారని తెలిపారు. దళిత కుటుంబానికి చెందిన సాయిలు సమాజ శ్రేయస్సు కోసం ఎంతో తపన పడ్డారని మంచి సమాజంకోసం పాటుపడే గొప్ప మానవతవాదిని కోల్పోయమన్నారు. అనంతరం ఆయన సాయిలు మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబానికి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో ములకపల్లి రవి, రణపంగ సైదులు, ఆదూరి భరత్,రమేష్,మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటిని విడుదల చేయాలి - సిపిఐ

గరిడేపల్లి,జనవరి 16 ప్రభాతవార్త

సాగర్ ఎడుమ కాల్వకు నీటి విడుదల విషయంలో ప్రభుత్వం జాప్యం చేయకుండ నీటిని విడుదల చేస్తున్నట్లు స్ప ష్టమన ప్రకటన చేయాలని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని గాను గబండ గ్రామంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడటం, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండటంతో సాగర్ నీటిని విడుదల చేయిస్తారనే నమ్మకం రైతుల్లో ఉందన్నారు. రైతుల కష్టాలు, బాధలు తెలిసిన మంత్రి గతంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అనేక ఎత్తిపోతల పథకాలను కోట్లరూపాయలతో ఏర్పాటుచేసి వారి కష్టాలను తీర్చి అపర భగీరథునిగా పేరు గడించిన




ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వెంటనే నీటిని విడుదల చేయించి ఆదుకోవా లని ఆయన కోరారు. ఈప్రాంతంలో రైతులకు వ్యవసాయమే జీవనాధారమని వ్యవసాయం చేయకుండా ఉండలేని పరిస్థితిని గుర్తించి ప్రభుత్వం అర్థం చేసుకుని నీటిని విడుదల చేయాలన్నారు. సాగర్ నీటిని విడుదల చేస్తారనే నమ్మకంతో రైతులు వేలాది రూపాయలు ఖర్చు పెట్టి లక్షల ఎకరాల్లో పంటలు వేశారని దీనిని దృష్టిలో పెట్టుకుని సాగర్ నీటిని విడుదల చేసే తేదిలను వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కడియాల అప్పయ్య, షేక్ నబీసాబ్, పేరయ్య, బొమ్మకంటి సోమయ్య, వంగా గోవిందు, పోకల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నవధాన్యాలు, గొబ్బెమ్మలు


చిట్యాల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త:



వాకిట్లో ముగ్గులు, మధ్యలో మట్టికుండ పెట్టి దాని చుట్టూరా నవధాన్యాలు పోసి పాలు పొంగించడం సంక్రాంతికి మన దగ్గర విరివిగా కనిపిస్తుంది. చకినాలు చేయడం పండగ ప్రత్యేకం. అరిసెలు, నువ్వుల ఉండలు తప్పనిసరి. మహిళలు సంక్రాంతి నోములు నోముకుంటారు. ఒకే రకమైన 13 వస్తువులను నోముకొని ఇరుగుపొరుగు వారికి, బంధువుల ఇంటికి వెళ్ళి ఇస్తుంటారు. తెల్లారకముందే ఇంటి ముందర చక్కని ముగ్గులతో అందంగా తీర్చిదిద్దుతారు. బసవన్నలతో గంగిరెద్దుల వాళ్ల సందడి చేస్తుంటారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోని అయ్యప్ప కిరాణం జనరల్ స్టోర్ యజమాని నేలంటి వెంకటరమణ సంధ్య దంపతులు ఇంటి ముందు అందమైన ముగ్గు వేసి అందులో నవధాన్యాలు పోసి, మట్టి కుండలో పాలు పొంగించి సంబరాలు జరుపుకున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చండూరు,16జనవరి,ప్రభాతవార్త:



2010–11బ్యాచ్ విద్యాసంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థాని పాత గాంధీజీ విద్యాసంస్థల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి గాంధీజీ విద్యాసంస్థల అధినేత, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, వీరితోపాటు ఉపాధ్యాయులు కోడి అరుణ,సరికొండ వెంకన్న, పాలకూరి శీను, షేక్ మజీద్, గంట విజయ్,బోడ శ్రీను,పాలకూరి కిరణ్ ,కొరివి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. 13 సంవత్సరాల పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పల్లె నాగార్జున, జిట్టగొని బాలరాజ్, చిత్తరంజన్, సరస్వతి, భార్గవి, చార్మి, వసుమతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎఫ్ హుస్సేన్ పురస్కారానికి ఎంపికైన నర్రా వేణుగోపాల్‌రెడ్డి

చిట్యాల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన ప్రముఖ లఘు చిత్రకారుడు, చిత్రలేఖనం, ఉపాధ్యాయుడు నర్రా వేణుగోపాల్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకమైన ఎంఎఫ్ హుస్సేన్ పురస్కారానికి ఎంపికయ్యారు. మహారాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ డ్రాయింగ్ టీటరిస్ మిషన్ ఆధ్వర్యంలో ఆరాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ ఆర్ట్ కాంటెస్ట్ 2024లో వేణుగోపాల్ రెడ్డి ఉత్తమ ప్రతిభను కనబర్చినందుకు ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు మంగళవారం పేర్కొన్నారు. వేణుగోపాల్‌రెడ్డి ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక కావటం పట్ల తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి కార్యదర్శి డాక్టర్ ఏనుగు నర్సింహరెడ్డి, ప్రముఖ చిత్రకారుడు కూరెళ్ళ శ్రీనివాస్, తేజ, విద్యాలయ వ్యవస్థాపకుడు వి. సోమిరెడ్డితో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

**IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT SURYAPETA**

1.A.NO.551/2022 in unnumbered A.S.No. /2022

**Between:** Ranabothu Satyanarayana Reddy AND ... **Petitioner/Appellant**

Ambati Prathapa Reddy AND **Respondent No.1/Plaintiff**

Vangaveti Nageswara Rao **...Respondent NO.2/Defendant NO.1**

**NOTICE**

The petitioner has filed above interlocutory application seeking for condone the delay of 26 days filing on appeal against the decree and judgment in O.S.No.56/2015 on the file of Principle Junior Civil Judge at Kodada, dated: 06.04.2022 before this Hon'ble Court. The above case has posted on **25.01.2024** for appearance of Vangaveti Nageswara Rao/Respondent No.2 of the appeal. The respondent no.2 is directed to appear before the court either in person or through his authorized advocate at 10.30 A.M before the Principle District Judge Court at Suryapeta. Otherwise the court will decide the matter according to the merits of the petition..

With the permission of the Hon'ble Court.

**Madhu Sarma & Safitha Konakanchi 33444**

**Advocates, Khammam, 7396523148**

Place: Khammam

Date: 26.12.2023

# సిరిధాన్యాల వాడకంతో అన్ని వ్యాధుల నుండి దూరం కావచ్చు

కోదాడ రూరల్, జనవరి 16 ప్రభాతవార్త

సిరిధాన్యాలను ఆహారంగా తీసుకోవడంతో అన్ని రకాల వ్యాధుల నుండి దూరం కావచ్చని పద్మశ్రీ డాక్టర్ ఖాదర్‌వలీ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుడిబండ శివారులో స్వచ్ఛత వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రజలు అనారోగ్యాల పాలవడానికి కారణం మనం తీసుకునే ఆహారం, నీరే కారణమన్నారు. ప్రకృతి ప్రసాదించిన ఆహారాన్ని వదిలేసి మందులతో ప ండించిన, ప్లాస్టిక్‌తో నిండిన వాటిని తినడం ద్వారానే బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు, క్యాన్సర్, వంటి వ్యాధులు వస్తున్నాయన్నారు. ఈ వ్యాధులన్నీ రాకుండా ఉండాలంటే, వచ్చినా తగ్గాలంటే కొర్రలు, అండు కొర్రలు, ఊదలు, సామలు, అరికలను రోజు వారీ ఆహార ంగా అ ంబలిగా తయారు చేసుకుని తీసుకుంటే ఏ రోగాలు దరిచేరవన్నారు. అదే విధంగా ప్రకృతి లో ప్రతి మొక్క ఔషదమేనని, ఏది ఏ వ్యాధికి పనిచేస్తుందో తెలుసు కుని కషాయాలు తీసుకుంటే ఎంతటి మొండి వ్యాధి అయినా ఆరు వారాల్లో నయం కావాల్సిందేనని తెలిపారు. ఇక వంటిల్లే వైద్యశాల అని ఏ పదార్థాన్ని ఏ మేరకు వాడుకోవాలో, ఎలా వంటను తయారు చేసుకోవాలో ప్రజలకు




వివరించారు. ప్రస్తుతం మనం వంటల్లో వాడుతున్న నూనెలన్నీ విషంతో సమానమని, కట్టెగానుగ నూనె మాత్రమే వాడాలని సూచించారు. రెండేళ్ల దాటితే పాలు ఎవరికైనా జీర్ణం కావని ఆ తరువాత వాటిని ఏ రూపంలో తీసుకోవడం కూడా మంచిది కాదన్నారు. ఈ కార్య క్రమంలో నిర్వాహకులు ఇర్ల లచ్చిరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పట్టణ, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలపై పోరాడాలి

నడిగూడెం, జనవరి 16 ప్రభాతవార్త



గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాటం సాగించాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీ లను అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. సాధ్యమైనంత తొందరగా పథకాలు అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలన్నారు. జరగ బోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అధికృతను నిలపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టినందున ప్రజలందరికీ అందే లా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు లతీఫ్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి, నాయకులు పాపయ్య, గురవయ్య, శ్రీను, రవి, వీరన్నగౌడ్, గోపాల్‌రెడ్డి, భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సంక్రాంతి సంబరాలు

మునగాల, జనవరి 16 ప్రభాతవార్త



మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు సోమవారం ముగిశాయి. సభ్యుల సహకారంతో నిర్మించిన మొదటి అంతస్తు భవనాన్ని ఈ సందర్భంగా ప్రారంభించారు. ఆర్మీడే సందర్భంగా గ్రామానికి చెందిన సమాఖ్య సభ్యులు విశ్రాంత ఆర్మీ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. క్రీడల్లో గెలుపొ ందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కళాకారుడు కొండల్ నిర్వహించిన ఆటపాట పలువురిని ఆకట్టుకుంది. తొలుత సమాఖ్య నివేదికను చదివి సభ్యులకు వినిపించారు. విజయాలు సాధించిన ఉద్యోగులను, నూతన సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విశ్రాంత కల్నల్ సుంకర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి క ంకణాల మధు, కోశాధికారి గోదేశి దయాకర్, సభ్యులు డీఎస్పీ బిట్టు మోహన్, సుంకర శ్రీనివాస్, సిఐ ఆరె శ్రీధర్, సైంటిస్టు ఆర్. అశోక్, గుండు నరసయ్య, పోతురాజు నరసయ్య, డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్, ఆరె రవికుమార్, ఏడుకొండలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ఆలయాల్లో పాలకుర్తి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కోదాడ రూరల్, జనవరి 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని తొగర్రాయి శివారులో గల మహాలక్ష్మి అమ్మవారి ఆలయం, యర్రవరంలో గల శ్రీ బాల ఉగ్రలక్ష్మీనర్సింహ స్వామి, జనగాం జిల్లా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఆమె అత్త ఎన్ఆర్ఐ ఝాన్సీ రెడ్డితో కలిసి సంక్రాంతి పర్వదినం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన కోటి పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర భంగా వారు మాట్లాడుతూ కోదాడ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పేరొందిన ఆలయాలు ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయా ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమరనాయిని వెంకటేశ్వర రావు, పగిడిమర్రి మదన్‌మోహన్‌రావు,



బాలెబోయిన వెంకయ్య, యాదా ఉపేందర్, భాషబోయిన భాస్కర్‌రావు, లతీఫ్, లిక్కి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మునగాల, జనవరి 16 ప్రభాతవార్త



జాతీయ రహదారిపై ఉన్న స్టాపర్ బోర్డును ద్విచక్రవాహనం ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల సమీపాన జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మోతె మండలం నామవరం గ్రామానికి చెందిన నిమ్మల కరుణాకర్ తన ద్విచక్రవాహనంపై జాతీయ రహదారిపై వెళుతూ మార్గమధ్యలో జాతీయ రహదారిపై ఉన్న స్టాపర్ బోర్డులను ఢీకొని కిందపడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర గాయలైన కరుణాకర్‌ను చికిత్స నిమిత్తం 108 సహాయంతో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# విజేతలకు బహుమతుల పంపిణీ

మునగాల, జనవరి 16 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో బిఆర్ఎస్, బిఎస్‌పిల, సిపిఎం పార్టీ గ్రామశాఖల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన ఆరుగురికి బహుమతులు అందజేశారు. అదే విధంగా కన్సోలేషన్ బహుమతులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లొడంగి సంజీవ్, కోలా ఆనంద్‌బాబు, మాజీ సర్పంచ్ లక్ష్మానాయక్, కోల ఆంజనేయులు, కోట మన్మథుడు, మాతంగి వెంకన్న, జీడిమెట్ల లెనిన్‌రెడ్డి, మాతంగి రమేష్, గార్లపాటి వెంకటేష్, నిమ్మల నరేష్, వీరబోయిన మల్లయ్య, గోవర్ధనచారి, నిర్వాహకులు కోట వెంకన్న, తంగెల నరేష్., లొడంగి నరేష్, రెబ్బ నవీన్ కోట అంజి, సుమంత, దేశగాని పాపయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి పర్వదిన వేడుకలు

నడిగూడెం, జనవరి 16 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో సంక్రాంతి, కనుమ పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, షిర్డి సాయిబాబా, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రత్నవరం, శ్రీరంగాపురం, వల్లాపురం, సిరిపురం తదితర గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వాకిళ్ల నిండా రంగు రంగులతో ముగ్గులు వేసి గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు. పిల్లలు ఆనందోత్సాహాలతో గాలిపటాలను ఎగురవేశారు. పి ండి వంటలు చేసుకుని కుటుంబ సభ్యులు, బంధువుల నడుమ ఆనందోత్సాహాలతో సంక్రాంతి పర్వదినాన్ని జరుపుకున్నారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# గోదాదేవి కళ్యాణం

**మునగాల, జనవరి 16 ప్రభాతవార్త ;** మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో సోమవారం గోదాదేవి రంగనాథ స్వామిల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించినట్లు నిర్వాహ కులు తెలిపారు. ఈ క్యాణ మహోత్సవానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీడయ్య, గ్రామస్తులు వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి, చంద్రం, వెంకన్న, నాగేశ్వరరావు, ఆంజనేయులు, శంకర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి వేడుకలు


ఆత్మకూర్,16జనవరి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని గ్రామాల్లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గత మూడురోజులుగా అత్యంత ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. ఆదివారం భోగి, సోమవారం మకర సంక్రాంతి, మంగళవారం కనుమ పండుగను ఆనందోత్సాహాలతో బంధుమిత్రులతో జరుపుకున్నారు. గతంలో కంటే ఈ ఏడు జరిగిన పండుగ పూర్వపు సంక్రాంతి సంప్రదాయాలు దర్శనమిచ్చాయి. గంగిరెద్దులాట, ఇంటిముందు రంగవల్లులు, భోగిమంటలు , కనుమ వేడుకలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మరికొన్ని గ్రామాలలో సంక్రాంతి క్రీడలు, గ్రామీణ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కబడ్డీ,కోకో, కోలాటాలు తదితర సాంప్రదాయ క్రీడలు జరుపుకున్నారు. గ్రామాలలో రాజకీయాలు హడావుడి అంతగా కనిపించక పోవడంతో సంక్రాంతి వేడుకలు సాంప్రదాయబద్దంగా నిర్వహించుకున్నారు.

# ఎం.ఎఫ్ హుస్సేన్ అవార్డు పొందడం పట్ల హర్షం

*నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త*

ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఎం.ఎఫ్.హుస్సేన్ పురస్కారానికి మండలానికి చెందిన లఘు చిత్రదర్శకుడు, యువ చిత్రకారుడు, చిప్రత లేఖనోపాధ్యాయులు నర్రా వేణుగోపాల్‌రెడ్డి ఎంపికవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.మహారాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ డ్రాయింగ్ లిటరసీ విషన్ , వమారాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ ఆర్ట్ కాంటెస్ట్ - 2024లో విశేష ప్రతిభను కనబరిచినందుకు గాను నర్రా ఈ అవార్డుకు ఎంపికయ్యారని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.చిన్ననాటి నుండే ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, దాని అనుబంధ రంగాలలో కృషి చేస్తూ సాగుతున్న నర్రాకు ఈ అవార్డు రావడం పట్ల ప్రముఖ సాహితీవేత్త డా॥కూరెళ్ళ విఠలాచార్య, ప్రపంచ ఐక్య ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి ఎం.వి.గోనారెడ్డి, తెలంగాణ సాహిత్య



అకాడమీ తొలి కార్యదర్శి డా॥ఏనుగు నరసింహ్మారెడ్డి, ప్రముఖ చిత్రకారుడు కూరెళ్ళ శ్రీనివాస్, తేజ విద్యాలయ వ్యవస్థాపకులు వి.సోమిరెడ్డి, జనభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్ష కార్యదర్శులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానపత్రిక అందజేత

*నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త*



మండలంలోని శాపల్లి గ్రామంలో కొలువుదీరిని శ్రీ కమలాద్రి లక్ష్మీ నర్సింహ్మాస్వామి దేవాలయంలో ఈ నెల 20 నుండి ప్రారంభంకానున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ అర్చకులు యాదాద్రి మాజి అర్చకులు కారంపూడి నరసింహ్మాచార్యులు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందజేసి ఆహ్వానించారు. ఉత్సవాలకు తమ వంతు సహకారం తప్పక అందజేస్తామని ఆయన అన్నారు.కార్యక్రమంలో అర్చక బృందం, మండల నాయకులు సిద్దగోని స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త*



ధనుర్మాసోత్సవాల ముగింపు సందర్భంగా మండల కేంద్రలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో గోదా కళ్యాణం అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించబడినది.ఆదివారం సాయంకాలం ప్రదోష సమయంలో స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరింపచేసి కళ్యాణఘట్టాలను భక్తులకు వివరిస్తూ అర్చక బృందం ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాస్ గీతల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు,దాతల సహకారంలో ఆలయంలో అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ధనుర్మాసం సందర్భంగా దీక్షగా ప్రతి రోజు ఆలయానికి వచ్చి స్వామి అమ్మవార్లకు సేవలు చేసుకున్న భక్తులకు స్వామి వారి శుభాశ్శీస్సులు కలగాలని వేద పండితులు ఆశస్సులను అందజేశారు.కార్యక్రమంలో అర్చకులు కారంపూడి కృష్ణమాచారి, నర్సింహ్మా చారి, పుర ప్రముఖులు, భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి వేడుకలు

*మునగాల, జనవరి 16 ప్రభాతవార్త*

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మునగాల, మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా వచ్చిన ఆడపడుచులతో ఇళ్లు కళకళలాడాయి. పల్లె వాతావరణంలో సంక్రాంతి అనగానే ప్రజలు, రైతులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఇళ్లల్లోని పశువులను పూజించడం, తమ తమ వాకిళ్ల వద్ద మహిళలు ఆకర్షణీయమైన రంగవల్లులతో సందడి వాతావరణం నెలకొంది. పలు గ్రామాలో యూత్, పలు పార్టీల ఆధ్వర్యంలో ముగ్గుల, క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.

# శంకరమ్మకు నివాళులు అర్పించిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త*



మంగలంలోని గోపలాయిపల్లి గ్రామానికి చెందిన గోసుల శంకరమ్మ గుండెపోటుతో అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మాజి గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డితో కలిసి ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం, మాజి ఎంపిటిసి మచ్చ ముత్యాలు, దార యాదయ్య, జాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

*నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త*



అయోధ్య నుండి వచ్చిన బాల రాముని పాదాలను స్పృషించిన అక్షింతలను గ్రామాలలోని ప్రతి ఇంటికి అందజేసే కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాధవ యడవెల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సూర్యనగర్‌లో నెలవై ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు చేసిన అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేశారు.కార్యక్రమంలో రామభక్త హనుమ బృందం కర సేవకులు , భాషబోయిన అశోక్ యాదవ్, భరత్, పైళ్ళ మహేందర్ , మోహన్ రెడ్డి, నర్సిరెడ్డి, భాషబోయిన కిరణ్, బీరవెల్లి ఆదిరెడ్డి, శంకర్ రెడ్డి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులివ్వొద్దని వినతి

*చిట్యాల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో ఉన్న ఎంపిఎల్ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాంజ్, ఐరన్ పరిశ్రమ విస్తరణను నిలిపి వేయాలని, ఈనెల 19న నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణలో అది కారులు పరిశ్రమకు అనుమతులివ్వొద్దని కోరుతూ వెలిమినేడు ఎంపిటిసి 2 దేవరపల్లి సత్తిరెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డిలు మంగళవారం చిట్యాల తహశీల్దార్ జి.దశరథకు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిఎల్ పరిశ్రమ నుండి విడుదలయ్యే బూడిద, దుమ్ము, దూళి వ్యర్థాలతో పరిసర ప్రాంతాలు, వ్యవసాయ భూములు, పంటలు మసిబారి పోతున్నాయని దీంతో రైతులు ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో వెలిమినేడుతో పాటు సమీప గ్రామాల ప్రజల ఆరోగ్యం క్షిణిస్తు తీవ్ర అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వకుండా వెంటనే పరిశ్రమ మూసివేయించి ఆయా గ్రామాల ప్రజలను కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు

# వసంతమృతి బాధాకరం

-మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి, ప్రభాతవార్త :** చింతపల్లి మండలం యం.మల్లెపల్లి గ్రామానికి చెందిన మనం పేపర్ రిపోర్టర్ ప్రవీన్ తల్లి వైద్యుల వసంత మృతి బాధాకరం అని నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఆమె కుటుంబసభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎంపీపీ వంగల ప్రతాప్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డు వెంకటయ్య మృతి బాధాకరం

-మద్రు పాండురంగారావు

*చింతపల్లి, ప్రభాతవార్త :*

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన బొడ్డు వెంకటయ్య ఇటీవల మృతి చెందగా మంగళవారం వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి భార్య బొడ్డు ఎల్లమ్మకు రూ.1000,25 కిలోల బియ్యంను తెలంగాణ రాష్ట్ర పునరుద్దరణీయ ఇంధన వనరుల అబివృద్ధి సంస్థ నల్గొండ జిల్లా మేనేజర్ మద్రు పాండురంగారావు ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. గ్రామంలో ఎవ్వరూ చనిపోయిన కూడా వారికి ఈ విధంగా ఆర్థిఖ సహాయం అందిస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో శివర్ల శంకర్‌యాదవ్, గునమోని అంజయ్య, గునమోని శ్రీనివాస్, కాయితి శ్రీనివాస్‌రెడ్డి, బెక్కం శ్రీను, రెడ్డి చంద్రయ్య, దాసరి ముత్తయ్య, తిరుమని యాదయ్య, పూల వెంకటయ్య, మర్ల శ్రీరాములు, రాశిక మల్లయ్య, మొరుపోజు ద్రోణచారి, బొడ్డు నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ మల్లికార్జునస్వామి లగ్న పట్నం

ఎలిగేడు,ప్రభాతవార్త : ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.సోమవారం ఒగ్గు కళా కారుల మంత్రోచ్ఛరల మధ్య స్వామివారికి లగ్న పట్నం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి లగ్న పత్నాన్ని తిలకించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాటు చేశారు. బుధవారం నిర్వహించే నాగవెల్లి పట్నానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి కోరారు. భక్తులకు అన్నదానాన్ని నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సామ రాజేశ్వర్‌రెడ్డి, పెద్ది రాజేశం,బద్దం మల్లారెడ్డి,గడ్డం శ్రీనివాసరెడ్డి, ఏలేటి మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,



తిరుమల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మైపాల్ రెడ్డి, క్రాంతి కుమార్, వెంకటరెడ్డి, రామయ్యలతో పాటు భక్తులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు లొంగిపోవద్దు

## – బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పెద్దపల్లి, ప్రభాతవార్త. కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు లొంగి పోవదద్దని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు కోరుకంటి చందర్ మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రలోభాలకు అమ్ముడుపోవద్దని అన్నారు. అంతేగాకుండా కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేస్తూ కుట్రలకు లేవనెత్తుతుందని మండిపడ్డారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతీ ఒక్క పార్టీ నడుచుకోవాలని, అధికారంలో ఉన్నాం కదా అని ఏది చేసినా తమదే నడుస్తుందని భావించడం సరికాదని అన్నారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ పార్టీ పెట్టే అవిశ్వాసాలను బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తిప్పికొట్టాలని అన్నారు. ఒకవేళ మేయర్, జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌లు పార్టీకి వ్యతిరేకంగా అధికారాన్ని దిక్కరించి అవిశ్వా సానికి మద్దతిస్తూ ఓటు వేస్తే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ కెటిఆర్ విప్ జారీ చేసే అవకాశం ఉంటుందని, దీంతో పదవీ పోయే అవకాశం ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు దీన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, జడ్పిటిసిలు ఆముల నారాయణ, తగరం సుమలత శంకర్ లాల్ తదితరులున్నారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ




గోదావరిఖని, ప్రభాతవార్త. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య జన్మదినం సందర్భంగా ఆర్జీ 1 ఎఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అన్ని వార్డులలో ఉన్నటువంటి పేషంట్లకు, అటెండర్ లకు ఎఐటియుసి నాయకులు పండ్లు పంపిణీ చేశారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమం అనంతరం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్‌లు మాట్లాడారు. 40 ఏళ్లుగా కార్మిక వర్గం కోసం అంకితమై, ఎర్ర జెండా నాయకత్వాన అవిశ్రాంతంగా పోరాడు తూ అనేక హక్కుల సాధనలో కీలక భూమిక పోషించిన సీతారామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎఐటియుసి కార్యకర్త ఎవిఎస్ ప్రకాష్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో సిపిఐ, ఎఐటియుసి నాయకులు కె.కనకరాజ్, ఎం.ఎ.గౌస్, బండి మల్లేష్, తానిరాజబాబు, దాసరి అనిల్, గొడిశెల నరేష్, ఉప్పులేటి తిరుపతి, బిట్టి వెంకటేశ్వర్లు, ఆటికెటి రాజు, వొన్నాల లక్ష్మీనారాయణ, దాసరి శ్రీనివాస్, మిట్టపల్లి మొగిలి, వొడ్నాల మల్లయ్య, తాళ్లపల్లి మల్లయ్య, పడాల కనకరాజు, తాళ్లపల్లి శ్రీనివాస్, కాంపల్లి జగదీష్, వినయ్, ఆఫీస్ కార్యదర్శి టి.రమేష్ కుమార్ పాల్గొన్నారు.

# అధికారులతో కలిసి పరిశీలించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.



స్థానిక గోదావరి నది పరివాహక ప్రాంతంలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పనులను, సింగరేణి సంస్థ ద్వారా భక్తుల సౌకర్యార్థం చేపట్టనున్న పలు పనులను, ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ సిస్టం భూమి పూజ ఏర్పాట్లను సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డిజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, డివైఎస్‌సి వసంత్ కుమార్, ఈఈ కోటేశ్వర్ రావు తదితరులున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జూలపల్లి,ప్రభాతవార్త : విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం,ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 1997-1998 పదవతరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు తమ సాధక బాధలను తెలియజేసుకుని సంతోషించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రాజేశం, డాక్టర్ ఆవుల పోశాలు,అమరగాని శ్రీనివాస్,అమరగాని ప్రదీప్, శ్రీనివాస్, అంజయ్య, వెంకటరెడ్డి, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.



# ఉరివేసుకొని ఆత్మహత్య

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



అనారోగ్య కారణాల వల్ల మనస్థాపానికి గురై, జీవితంపై విరక్తి చెంది ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చంద్రహాస్ (61) అనే వ్యక్తి తాను కిరాయి ఉంటున్న ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ సారంపల్లి ప్లాట్స్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామానికి చెందిన కొండికొప్పుల స్వప్న శ్రీధర్‌కు చెందిన ఇంట్లో ఆ ఇల్లును కొనకముందు నుంచి చంద్రహాస్ కిరాయి ఉంటూ వచ్చాడు. తదనంతరం స్వప్న శ్రీధర్ ఆ ఇంటిని కొనుగోలు చేశాక కూడా చంద్రహాస్ అందులోనే కిరాయి ఉంటూ జీవనం కొనసాగించాడు. అయితే ఈ నెల 10న కిరాయి డబ్బుల కోసం వెళ్లినప్పుడు తనకు ఆరోగ్యం బాగా లేదని బాధపడుకుంటూ చెప్పగా ఆసుపత్రికి వెళ్లి చూపించుకోమని తెలపడం జరిగిందని తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో ఉరివేసుకున్నాడని గోరంట్ల గణేష్ అనే వ్యక్తి ఫోన్ ద్వారా స్వప్న శ్రీధర్‌కు తెలుపగా, వచ్చి చూసే సరికి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని వేలాడుతున్నాడని, బ్రతికున్నాడేమోనని కింద దించి చూడగా, అప్పటికే మృతి చెందాదని తెలిపారు. దీనిపై ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న మృతుని భార్య, కుమారునికి ఫక్షన్ ద్వారా తెలియపర్చగా, గత 15 సంవత్సరాల నుంచి అతనితో మాకు ఎలాంటి సంబంధాలు లేవని, అతని మరణంపై ఎలాంటి అనుమానం కూడా లేదని తెలిపారని స్వప్న శ్రీధర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు కృషి చేస్తా

## – పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



ఎలిగేడు,ప్రభాతవార్త : పెద్దపల్లి నియోజకవర్గంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కొరకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టిడబ్ల్యూజెఎఫ్) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం కృషి చేస్తానని,త్వరలోనే జర్నలిస్టులతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,జిల్లా నాయకులు మారం తిరుపతిరెడ్డి,బోయిని వినోద్,సుంక శ్రీధర్,సబ్బు సతీష్,కల్లపల్లి దేవేందర్, ఓంకార్, బొల్లి సత్యం, పిట్టల పరమేష్, గోపీ కృష్ణ, చొప్పరి సుమన్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



పెద్దపల్లి, ప్రభాతవార్త.పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామంలో గ్రామ పంచాయతీ 29లక్షల నిధులతో, ఎస్‌డిఎఫ్ 8లక్షల నిధులతో చేపట్టిన సిసి రోడ్లను, డ్రైనేజీలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు శంకు స్థాపన చేసి ప్రారంభించారు. అభివృద్ధి కాంగ్రెస్‌ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, పెద్దపల్లి నియోజక వర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, కొమ్ము కరుణాకర్, కొమ్ము అభిలాష, జాగెడ్డి సాగర్, కోట రేణుక, పోల్సాని మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు కదార్ల శ్రీనివాస్, మాజీ ఎంపిపి రాజేందర్, నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, బొద్దుపల్లి శ్రీనివాస్, నల్లాల ఓదెలు, బండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## నల్గొండకు రానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

నల్గొండకు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రానున్నారు. నల్గొండ పట్టణంలో రెండు మున్సిపల్ రోడ్ల పనులకు శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం ఆర్.డి. ఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంతో పాటు,జిల్లాలో ప్రస్తుతం నడుస్తున్న అభివృద్ధి పనులు.. వాటి స్థితిగతుల గురించి జిల్లా కలెక్టర్ తో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తారని, తదుపరి నల్గొండ గవర్నమెంట్ హాస్పిటల్ లో నిర్మించతలపెట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పనులకు భూమి పూజ చేస్తారని మంత్రిగారి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.అనంతరం ఒక ప్రైవేటు పాఠశాల ప్రారంభోత్సవంలో పాల్గొని మధ్యాహ్నం హైదరాబాద్ కు బయలుదేరుతారని సమాచారం.

## నిరుపేద కుటుంబానికి పెద్ది ఫౌండేషన్ చేయూత

రూ.20వేల ఆర్థిక సహాయం అందించిన బాలుగౌడ్

కట్టంగూర్, జనవరి 16,ప్రభాతవార్త



నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నాడు పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్. వివరాల్లోకి వెళితే మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దోనిబావికి చెందిన గీత కార్మికుడు పెద్ది వెంకన్న అనారోగ్యానికి గురై మృతి చెందడంతో ఆ కుటుంబానికి సోమవారం పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్ రూ.20వేల ఆర్థిక సహాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా పలువురు బాలుగౌడ్ సేవాతత్పరతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ది ఫౌండేషన్ సభ్యులు పెద్ది గోపాల్‌గౌడ్, పెద్ది గోవర్ధన్, పెద్ది జానయ్య, పెద్ది రమేష్, పెద్ది నాగయ్య, ఎర్ర రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాతి పండుగ

కట్టంగూర్, జనవరి 16 ప్రభాతవార్త




సంక్రాంతి పండుగను కట్టంగూర్ మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల రంగవల్లుల నడుమ ఊరు,వాడల్లోని కూడళ్లలో సంక్రాంతి సంబరాలు సంతోషాలను ప్రతిభింబిస్తున్నాయి. ప్రతి ఇంటా అందమైన రంగుల ముగ్గులు వేసి వాటి నడుమ సంక్రాంతి గొబ్బెమ్మను పేర్చారు. ఈసందర్భంగా మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేసి ప్రోత్సహించారు.

# సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

కట్టంగూర్, జనవరి 16, ప్రభాతవార్త

సంస్కృతి,సాంప్రదాయాలకు పుట్టినిల్లయిన భారతదేశంలో పురాతన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే లక్ష్యంతో శ్రీరామ సేవా సమితి కృషి చేస్తుందని ఆ సంస్థ అధ్యక్షుడు మూడుదుడ్ల సాయినాథ్ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో కట్టంగూరు మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం విజేతలకు సంస్థ అధ్యక్షులు తల్లితండ్రులైన మూడుదుడ్ల ఆంజనేయులు కళావతి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన పొడిచేటి మంజులకు రూ.5,016, ద్వితీయ బహుమతి పొందిన పొడిచేటి రాజేశ్వరికి రూ.3016లు,తృతీయ బహుమతిని మాదగోని మౌనికకు రూ.2,016ల బహుమతితోపాటు మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ శ్రీరామ సేవాసమితి ఆధ్వర్యంలో సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించే కార్యక్రమాలతోపాటు త్వరలో సామాజిక



సేవా కార్యక్రమాలను కూడా విస్తృతంగా చేపట్టనున్నట్లు సాయినాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పోలగాని నరసింహ, నర్సింగ్ సంతోష్, నర్సింగ్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మోటారు దొంగల అరెస్టు

డిండి, జనవరి 16,ప్రభాతవార్త

మోటారు దొంగలను పట్టుకొని అరెస్టుచేసినట్లు డిండి ఎస్ఐ దేరంగుల సైదులు తెలిపారు. ఇందుకు సంబంధించి డిండి పోలీసులు అందించిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 5.30 గంటల సమయంలో డిండి మండలం కేంద్రంలోని బస్టాండ్ వద్ద డిండి పోలీస్ వారు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా అక్కడికి టియస్ 05 యుఈ 6816 నెంబర్ గల ఆటో శ్రీశైలం వైపు నుండి హైదరాబాద్ వస్తుండగా పోలీస్‌వారు అట్టి ఆటోని ఆపడానికి ప్రయత్నిస్తుండగా ఆ ఆటో డ్రైవర్ మీరజోట్ నర్సింహ పోలీస్ నుండి తప్పించుకోటానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు చాకచాక్యంగా పట్టుకొని తనిఖీ చేయాగా అట్టి ఆటోలో 5బోరు మోటార్స్,మరియు బోరు మోటారు విడిభాగాల స్క్రాప్‌ను కనుగొన్నారు. అదేవిధంగా ఇదే ఆటోలో ఒక మహిళ కూడా ఉంది. ఈమహిళ గురించి ఎవరా అని అరా తీయగా నర్సింహ భార్య కమల అని తెలిసింది. ఇట్టి ఆటోగల మోటార్లు,స్క్రాప్ గురించి నిందితులు ఇద్దరిని విచారించగా ఇట్టి మోటార్లు డిండి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరా మెకానిక్ షాప్ వద్ద దొంగలించినట్లు తెలిపారు. ఇట్టి నేరస్తులను పూర్తి విచారణ అనంతరం డిండి డిండి ఎస్ఐ రిమాండ్‌కు తరలించారు. కాగా నేరస్తులది నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలంలోని ఇప్పలపల్లి వాస్తువ్యలని, వీరు ప్రస్తుతం హైద్రాబాద్‌లోని బాలాపూర్ ఎక్స్ రోడ్డులో ఉంటూ చోరీలకు పాల్పడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అయోధ్య అక్షింతల పంపిణి

మోతే,16జనవరి,ప్రభాతవార్త:

అయోధ్య అక్షింతలను మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామంలో మంగళవారం హనుమాన్ యూత్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పంపిణి చేశారు. జై శ్రీరామ్ అంటూ నామస్మరణ చేస్తూ ఇంటింటికి అక్షింతలను అందజేశారు. ఈ నెల 22న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఇంటిలో దీపాలు వెలిగించాలని గ్రామస్తులకు తెలిపారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

మోతే,16జనవరి,ప్రభాతవార్త:



నిజాలను వెలికితీసి నిర్భయంగా బహిర్గతం చేస్తూ ప్రజలకు ,ప్రభుత్వానికి వారధిలా వార్త తెలుగు దినపత్రిక పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో 2024 వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆయన చేతులమీదుగా ఆవిష్కరించారు. వార్త పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, సామాన్య ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తెస్తూ వారి పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మండల రిపోర్టర్ అనంతుల యల్లయ్య, కృష్ణారెడ్డి, అర్వపల్లి గణేష్, యాట సైదులు,మల్లారెడ్డి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలను తిలకించిన ప్రజలు

నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త



తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. రంగురంగుల రంగవల్లులు, భోగి మండల కోలాహలాలతో పాటు మండల కేంద్రంలో గంగిరెద్దుల విన్యాసాలతో పండగవాతావరణం మరింతగా అందరికీ ఆనందాలను పంచాయి.సోమవారం మండల కేంద్రంలోని సైదులు మంజులల ఇంటివద్ద గంగిరెద్దుల విన్యాసాలను అందరూ తిలకించి ఆనందించారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మకరసంక్రాంతి ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త



ఇటీవలి వెలుగులోకి వచ్చిన మండలంలోని మాండ్ర గ్రామంలోని శ్రీ ముద్ద శంభులింగేశ్వర స్వామి ఆలయంలో మకరసంక్రాంతి పండుగ సందర్భంగా స్వామి వారికి సోమవారం ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు. పంచామృతాభిషేకములు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దోసపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులు, నడింపల్లి లింగయ్య కుటుంబ సభ్యులు, మేడబోయిన నాగరాజు కుటుంబ సభ్యుల సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, మంగళవారం ఒకేచోట చేరీ సందడి చేశారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. పలు ప్రమాదాల్లో మృతిచెందిన వారి స్నేహితులకు నివాళులు అర్పించారు. ఆనాటి గురువులను సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.



# తెలంగాణ సంస్కృతికి ముగ్గుల పోటీలు ప్రతీక

**చండూరు,16జనవరి,ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతికి ముగ్గుల పోటీలు ప్రతీక అని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు. చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలకు ఆర్థిక సహాయం అందజేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మన సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా ఇలాంటా ముగ్గుల పోటీలు నిర్వహిండం సంతోషకరమన్నారు. ఆ గ్రామ మాజి సర్పంచ్ తోటకూర వెంకన్న, కాంగ్రెస్ నాయకులు చెనగోని నందు,ఎం.జంగయ్యలు మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించేందుకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకోసం ధరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు వారి చేతులమీదుగా బహుమతుల



ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి టి,యమున, ద్వితీయ సాగర్ల సరిత, తృతీయ వీణ, నాలుగవ బహుమతి సైదమమ్మ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత ప్రజా తంత్ర మహిళా సంఘం మండల నాయకురాలు గౌసియా బేగం, పుష్ప, ఎం.నవ్య, గౌతమి, దీపిక, మౌనిక, సరస్వతి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబురాలు

**నాగార్జునసాగర్ జనవరి 16,ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్‌లో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. పైలాన్ కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అర్చకులు జునూతుల సుధాకర్ శాస్త్రి, వేద పండితులు త్రివేది అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకము పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అభిషేక భక్త జనులు హాజరయ్యారు. సాయంత్రం ప్రతి సంవత్సరం యధావిధిగా నిర్వహించే తాళపోలి కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి గీతా మందిరం మీదుగా గాంధీ బజార్ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నుండి తిరిగి పైలాన్ బస్టాండ్ అయ్యప్ప స్వామి దేవాలయానికి చేరుకున్నారు. అర్చకులు సుధాకర్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కర్ణ బ్రహ్మానందరెడ్డి, శరత్‌రెడ్డి, జంగయ్య, దాసు, రాములు, శ్రీను, పుల్లయ్య, ప్రతాప్ రామకృష్ణ, కేరళ సురేష్, వెంకటేశ్వర్లు, జోజి, ఏడుకొండలు,వెంకటేశ్వర్‌రెడ్డి, మోహన్‌రాజ్, మల్లికార్జున, ఈ.రాము, రమణ తదితరులు పాల్గొన్నారు. గీత మందిరంలో అర్చకులు పోచంపల్ల శంకర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. శ్రీభక్త మార్కండేయ దేవాలయంలో అర్చకగా ఉప్పగా శ్రీపాద శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి పాలాభిషేకం హోమం నిర్వహించారు. శ్రీ కోదండ రామాలయంలో శ్రీపాద శివకుమార్ శర్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిల్ కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవాలయంలో రాధాకృష్ణ మాచార్యులు రామానుజాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర అర్కెస్ట్రా వారి ఆధ్వర్యంలో దండు నాగేశ్వర్‌రావు భక్తి పాటలు ఆలపించారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

**...మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న**

**చండూరు,16జనవరి,ప్రభాతవార్త:**

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని , ఆమె ఆశయాలకోసం ఉధ్యమించాలని చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న అన్నారు. చండూరు మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ సంఘం,రజకుల కుల దైవం నెర్మట గ్రామంలో నూతన శ్రీమల్లికాంభ శివమాచి దేవుని నూతన క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. భూస్వాములకు , జమిందారులకు వ్యతిరేకంగా పోరాడి ఎంతోమంది పేదవాళ్లకు వందల ఎకరాల భూమి పంచిన ఘనత చాకలి ఐలమ్మది అని కొనియాడారు. ఆమె పోరాటస్ఫూర్తితో నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ నూతన సంవత్సరం మున్సిపాలిటీ , మండల ప్రజలందరికీ సరికొత్త విజయాలను ఇవ్వాలని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో



వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల చాకలి ఐలమ్మరజక సంఘం అధ్యక్షుడు నాగిళ్ల శంకర్, మురళి,భూతరాజు నరేష్, సంగెపు మల్లేష్, భూతరాజు రాఘవేంద్ర, రావుల శ్రీను, నల్పరాజు క్రాంతి కుమార్, రావుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం అందించిన బాలకిషన్

**రామన్నపేట, జనవరి16 ప్రభాతవార్త:** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పల్లపు దేవేందర్ ఇటీవల అకాల మరణం చెందారు. మృతుని కుటుంబాన్ని మంగళవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు పూస బాలకిషన్ పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి గర్దాసు సురేష్, సింగనబోయిన గణేష్, పెద్దగోని వెంకటేశం, పబ్బు మచ్చేందర్, మందడి గోపాల్‌రెడ్డి, పలుగుల మల్లేష్, ఉల్లె కృష్ణ, పుట్టల నరసింహ, పగుడాల భరత్ పాల్గొన్నారు.



## వార్త క్యాలేండర్ ఆవిష్కరించిన డాక్టర్ రవితేజ

**చండూరు,16జనవరి,ప్రభాతవార్త:**




వార్త తెలుగు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను డాక్టర్ నాగిళ్ల రవితేజ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షుడు నాగిళ్ల నరసింహ, విద్యుత్ ఏఈ మహేష్‌కుమార్,గంట శ్రీను, మాదగోని అంజనేయులు, ఏకాలపు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అంటు వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలి

**చిట్యాల, జనవరి 16, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలో గత కొద్ది రోజులుగా నిల్వ ఉన్న డ్రైనేజీ నీటిని ఖాళీ చేయించి, ప్రజలు అంటు వ్యాధుల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు డిమాండ్ చేశారు. పట్టణంలోని భువనగిరి రోడ్ వెంబడి భారత్ పెట్రోల్ ఎదురుగా నిల్వ ఉండి, దుర్వాసన వస్తున్న డ్రైనేజీ నీటిని వారు ఆకాలనీ ప్రజలతో కలిసి మంగళవారం నాడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఐతరాజు యాదయ్య, జిట్ట రమేష్, మాదగాని వెంకటేష్, గ్యార మారయ్య, బోడ శ్రీను, పాల రాకేష్, గోగికారి గణేష్, పిల్లి నగేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు


**చిట్యాల రూరల్, జనవరి 16, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని ఊరూరా సంక్రాంతి,కనుమ పండుగ సంబురాలను అంబరాన్నంటేలా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సంక్రాంతి, కనుమ నేపథ్యంలో గ్రామాల్లో హరిదాసు కీర్తనలు, గంగిరెద్దులు విన్యాసాలు, చిన్నారుల పతంగుల సందడితో పాటు వేకువజామునే యువతులు, మహిళలతో కలిసి ఇళ్ళ వాకిట్లో ముగ్గులు వేసి వాటికి రంగులద్ది గొబ్బెమ్మలను పెట్టి, నవధాన్యాలు, పోసి అందరంగా తీర్చిదిద్దడంతో లోగిళ్ళు కళకళలాడాయి. దీంతో యువతులు, మహిళలు ఇంటి ముంగిట వేసిన ముగ్గులు చూసి మురిసిపోయారు. గాలి పటాలు ఎగురవేస్తూ చిన్నారులు, యువత సందడి చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సభ్యులతో చిన్నాపెద్ద సంతోషంగా గడిపారు. పిండి వంటలు చేసుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు. పండగ నేపథ్యంలో గ్రామాల్లో పలువురు ముగ్గులు,క్రీడా పోటీలు నిర్వహించారు. పట్టణాల్లో స్థిరపడిన వారు సైతం పల్లెలకు చేరుకోవడంతో పల్లెల్లో సంక్రాంతి సందడి కనిపించింది.

## మండల కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో మాజి కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు

**రామన్నపేట, జనవరి16 ప్రభాతవార్త**



మండల కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో మాజి కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు మంగళవారం స్దానిక రహదారి బంగ్లా ఎదుట నిర్వ హించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు చేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి, పట్టణ అద్యక్షుడు ఎండి జమీరుద్దీన్, మాజి సర్పంచ్ ఆకవరపు మధుబాబు, గోదాసు శిరీష పృధ్విరాజ్, మహ్మద్ బషీరుద్దౌల, ఎండి అక్రం, ఎండి నాసర్, కూనూరు కృష్ణ, ఎర్ర శేఖర్, కేశవదాసు వెంకటేశ్, బర్ల స్వామి, లవణం సాయి, మోటె క్రాంతి, నోముల ప్రవీణ్, ఏటెల్లి పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యను సన్మానించిన రాజాపేట మండల ఆర్యవైశ్యులు

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>

రాజాపేట మండల ఆర్యవైశ్యులు మంగళవారం ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి, ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం కోశాధికారి కల్వ సుజాతలను ఘనంగా సన్మానించారు. యాదగిరిగుట్టలో ఆలేరు నియోజకవర్గస్థాయి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీర్ల ఐలయ్య అభినందన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో రాజాపేట మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు ఉపేందర్, పెద్ది బుచ్చిలింగం, పెద్ది బుచ్చయ్య, ఉప్పల రమేష్, ఉప్పల సిద్ధి లింగం, గంగిశెట్టి శివశంకర్, మార్త వెంకటేశం, నంగునూరు రాజేశ్వర్, బెజ్జాల రమ్య ఈశ్వర్, బెజగం రాజేశ్వర్, పెద్ది సంతోష్, బెజగం చంద్రశేఖర్, ఉప్పల సిద్ధి లింగం, బిజ్జాల విశ్వనాథం, బిజ్జాల రమేష్, చెట్లపల్లి శ్రీధర్, బిజ్జాల భవాని రమేష్, ఉప్పల సంధ్యారాణి, బిజ్జాల లలిత, బెజ్జాల సంతోషి, ములుగు సోమలింగం,



నంగునూరు కృష్ణమూర్తి తదితరులున్నారు. రాజాపేట మండలం నుండి నియోజకవర్గస్థాయిలో అధిక సంఖ్యలో 70 మందికిపైగా ఆర్యవైశ్యులు పాల్గొనడం పట్ల నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఆర్యవైశ్య సంఘం ఘన సన్మానం

<u>యాదగిరిగుట్ట ప్రభాతవార్త:</u>

యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అభినందన ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా వాసవి కన్యాక పరమేశ్వరి అమ్మవారు చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం శివాలయం అర్చకుడిచే ప్రత్యేక ఆశీర్వచనం ఆర్యవైశ్య సంఘం సభ్యులు అందజేశారు. ఆ తర్వాత ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీర్ల ఐలయ్యని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార



ప్రతినిధి కాల్వ సుజాత, ఎంపీపీ చీర శ్రీశైలం, ఆత్మకూరు జడ్పీటీసీ నరేందర్ గుప్తా, మున్సిపల్ కౌన్సిలర్ ముక్యర్ల మల్లేష్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భరత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంధారపు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయ చైర్మన్‌గా బండ యాదగిరి

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>

మండలంఓలని పాలడుగు గ్రామంలో నెలకొన్న శ్రీ రామాలయ గుడికి నూతన కార్యవర్గాన్ని మంగవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బండ యాదగిరి మాట్లాడుతూ.. మా గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆధ్యాత్మికంగా భక్తి శ్రద్ధలతో గొప్పగా వేడుకలు జరుపుకోవడం ఇక్కడి ఆనవాయితీ, ప్రతి యేటా బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. కావున నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ గౌరవ బాధ్యతలను పాటిస్తూ, ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ యొక్క నూతన కమిటీలో భాగంగా గౌరవ అధ్యక్షులుగా మద్రిపెల్లి యాదయ్య, ఉపాధ్యక్షులుగా కొంపెల్లి గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా పబ్బు హన్మయ్య, సహాయ కార్యదర్శిగా ఆళ్ళ సోమప్ప, కోశాధికారిగా గూదె మధుతో పాటు 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు అంతటి నర్సయ్య, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, రిటైర్డ్ విద్యాధికారి



బద్ధం యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ ముక్కంల వీరయ్య, యాస నర్సిరెడ్డి, అంతటి వెంకటయ్య, కొసన ఉప్పలయ్య, వల్లపు సైదులు, బొడిగే మచ్చగిరి, శ్రీకాంత్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ, ఒకరు మృతి

<u>ఆలేరు, ప్రభాతవార్త:</u>

ఆలేరు మండల కేంద్రం గోలనుకొండ గ్రామం కుమ్మరి కుంట మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఒకటి ఒకటి ఢీకొట్టడంతో ఒకరు మృతి చెంది మరొకరికి తీవ్ర సంఘటన చోటుచేసుకుంది. ఆలేరు సబ్ఇన్‌స్పెక్టర్(ఎస్ఐ) వెంకట శ్రీను తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన సీస మహేష్(30) సోమవారం మధ్యాహ్నం సమయ ంలో తన అత్తవారి ఇల్లు అయినటువంటి గొలనుకొండ గ్రామానికి పండుగకు వచ్చి వెళ్తున్న తరుణంలో గ్రామ సమీపంలో



ఉన్నటువంటి కుమ్మరి కుంట మలుపు వద్ద జనగాం జిల్లా కుందారం గ్రామానికి చెందిన ఎల్లల నరేష్ యువకుడు పల్సర్ బండి అతివేగంతో వచ్చి మహేష్ ఫ్యాషన్ ప్రో బండిని ఢీకొట్టడంతో మహేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో దగ్గరలో ఉన్న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లామని చెప్పగా మార్గం మధ్యలో మహేష్ మృతి చెందాడు. మృతుడికి ఇద్దరమ్మాయిలు, ఒక కుమారుడు. ఇట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.

## ఉత్సాహంగా సంక్రాంతి ఆటల పోటీలు

<u>అడ్డగూడూరు ప్రభాతవార్త:</u>



సంక్రాంతి సంబురాలను మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించుకొన్నారు. ముందుగా గ్రామంలో భోగి మంటలు వేశారు. అలాగే మహిళలు ఇండ్ల ఎదుట ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెట్టారు. ఆయా గ్రామాల్లో యువత ఆధ్వర్యంలో ఉత్సాహంగా సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

# యాదాద్రి భువనగిరి వార్త

## కల్వ సుజాతను సన్మానించిన రఘునాధపురం మహిళా ఆర్యవైశ్యులు

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>



రాజాపేట మండలం రఘునాధపురం మహిళా ఆర్యవైశ్యులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాతను ఘనంగా సన్మానించారు. యాదగిరిగుట్టలో ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సన్మాన కార్యక్రమానికి కల్వ సుజాత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాధపురం మహిళా ఆర్యవైశ్యులు చేనేత శాలువా పూలదండ చీరతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల మహిళా అధ్యక్షురాలు బిజ్జాల రమ్య, బిజ్జాల భవాని రమేష్, ఉప్పల సంధ్యారాణి, బిజ్జాల లలిత, బిజ్జాల సంతోషి, ములుగు సోమలిం, నంగునూరు కృష్ణమూర్తి తదితరులున్నారు. రాజాపేట మండలం నుండి నియోజకవర్గస్థాయిలో అధిక సంఖ్యలో 70 మందికిపైగా ఆర్యవైశ్యులు పాల్గొనడం పట్ల నిర్వహకులు ప్రత్యేకంగా అభినందించారు. రాజాపేట మండలం రఘునాథపురం గ్రామం నుండి ఆర్యవైశ్య మహిళలందరూ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సమావేశ నిర్వాహకులు ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య కల్వ సుజాతలు సంతోషం వ్యక్తం చేశారు. ఐక్యతకు మారుపేరుగా ప్రశంసించారు. ధనుర్మాసంలో వేకువ జామున గోదాదేవి వచనాలతో సంకీర్తనలు చేస్తూ సంక్రాంతి వరకు ముగింపు చేసిన హరిదాసు రేపాక మురళి కూతురు భాగ్యలక్ష్మికి గ్రామస్తులు తోచిన విధంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా పలువురు భాగ్యలక్ష్మి ఆహ్వానిస్తూ తోచిన విధంగా చీర, నగదు, బియ్యంను అందజేసి శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందారు. మార్గశిర మాసంలో గ్రామంలో హరిదాసు సంకీర్తనలతో భాగ్యలక్ష్మి తన తల్లితో కలిసి చేపట్టడం పట్ల గ్రామానికి ప్రజలకు ఎంతో సంతోషం మేలు కలుగుతోందని పలువురు తెలిపారు. తీవ్రమైన చలిలో భాగ్యలక్ష్మి సంకీర్తనలతో గ్రామంలో తిరగడం గొప్ప విషయమని అభినందించారు. ఈ సందర్భంగా సట్టు తిరుమలేశ, కూతురు వసుంధర, అల్లుడు శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, భాగ్యలక్ష్మి ఆమె తల్లికి దక్షిణ అందించి ఆశీర్వాదం పొందారు.

## మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకుల నివాళి



<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>

మోత్కూర్ మండలంలోని పనకబండ గ్రామంలో ఓర్సు రాములు అనారోగ్యంతో మరణించారు. వారి యొక్క పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ పార్టీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, సర్పంచ్ బత్తిని తిరుమలేష్, బత్తిని హనుమంతు, పైళ్ళ బుచ్చయ్య, ముక్కామల అంజయ్య, పొన్నెబోయిన మచ్చగిరి, బోటిక ధనంజయ్, లోతుకుంట నాగార్జున, బత్తిని మురళి, వడ్డేపల్లి యాదగిరి, బుశిపాకసైదులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ సేవలు విస్తరించాలి : ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ రూరల్, జనవరి 16 (ప్రభాతవార్త)

పానుగోతు లక్పతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో విద్యా, వైద్య సేవలు విస్తరింపజేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) కోరారు. దివంగత హెచ్ఎం లక్పతినాయక్ స్మారక ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్‌టెస్ట్ విజేతలకు మెమోంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. రెసిడెన్షియల్ స్కూల్ జాయింట్ సెక్రటరీ సక్రునాయక్ మాట్లాడుతూ లక్పతినాయక్ ట్రస్ట్ సేవలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలన్నారు. అందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ట్రైకా మాజీ చైర్మన్ రామచందర్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, ఎంఇఒలు బాలాజీనాయక్, చత్రునాయక్, ఎస్‌బిఐ మేనేజర్ నానిక్యానాయక్, ఫౌండేషన్ చైర్మన్ పానుగోతు గోపినాథ్, నర్సింహ్మానాయక్, బక్కా శ్రీనివాసచారి, ఉమాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలోని



మోడల్‌స్కూల్ విద్యార్థి మండలస్థాయిలో ప్రథమ బహుమతి సాధించగా మెమోంటోను ఎమ్మెల్యే బిఎల్ఆర్ అందజేశారు. అయన వెంట ఉపాధ్యాయులు పోకల వెంకటేశ్వర్లు(పివిటి )తదితరులు పాల్గొన్నారు.




# అదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలి ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జనవరి 16 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ పట్టణంలోని పచ్చదనం పరిశుభ్రత పాటించి అదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ భార్గవ్‌తో కలిసి పారిశుద్య విభాగం ఉద్యోగులు, జవాన్లు కార్మికులతో సమావేశమై మాట్లాడుతూ ప్రతి రోజు పారిశుద్య చర్యలు చేపట్టి శానిటైజేషన్ చేయాలన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ వాహనాలు వెళ్లి చెత్త సేకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో ఇల్లు,5లక్షల నగదు, బంగారం దగ్ధం

### -బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

కొత్తసామ్యతండా(మిర్యాలగూడ రూరల్,జనవరి 16 (ప్రభాతవార్త)



విద్యుత్‌షాక్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మంగళవారం మిర్యాలగూడ మండలం పరిధిలోని కొత్తసామ్యతండాలో జరిగింది. గ్రామానికి చెందిన ధనావత్ హనుమానాయక్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాప్తించి ఇంట్లోని సామాగ్రితో పాటు దాచి ఉంచిన



రూ.5లక్షల నగదు, 7తులాల బంగారం అగ్నికి అహుతి అయ్యాయి. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)బాధితులను పరామర్శించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అండగా ఉంటామన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన హనుమానాయక్‌ను ప్రభుత్వం పరంగా అదుకోవాలని స్థానిక సర్పంచ్ ధనావత్ సైదానాయక్ కోరారు.

# మాజీ సైనికుడి మృతి

మిర్యాలగూడ క్రైం,జనవరి 16 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం కాలనికి చెందిన మాజీ సైనికుడు శివశంకర్ (40) సోమవారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న పట్టణంలోని పలువురు మాజీ సైనికులు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు వెంకటేశ్వర్లు, దోమకొండ సుధాకర్, సమీర్, సైదులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# గోదాదేవి కళ్యాణ మహోత్సవం

మిర్యాలగూడ రూరల్, జనవరి 16 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ మండలం అవంతీపురంలో వేంచేసియున్న కళ్యాణ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం గోదాదేవి రంగనాయకస్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అలయ చైర్మన్, ప్రముఖ డాక్టర్ శరత్‌బాబు అధ్వర్యంలో అర్చకులు రాధాకృష్ణమాచార్యులు కళ్యాణ వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కూడారై ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బొప్పన రామకోటేశ్వరరావు, సత్యనారాయణ, రాంప్రసాద్, లింగంపల్లి రవిశంకర్, ఏడుకొండలు, కృష్ణ, నాగయ్య, అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు మిర్యాలగూడ విద్యార్థి ఎంపిక

మిర్యాలగూడ, జనవరి 16 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ పట్టణం హౌసింగ్‌బోర్డుకు చెందిన కాకునూరి కృష్ణగౌడ్‌లావణ్యల కుమారుడు మాస్టర్ ధనుష్ జాతీయస్థాయి ఫుట్‌బాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ పట్టణంలో ఈనెల 17న జరగనున్న జాతీయస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు అండర్-14 విభాగంలో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొనున్నారు. చదువుతో పాటు ఫుట్‌బాల్ అటలో అత్యంత ప్రతిభశాలిగా ఉన్న ధనుష్ ఇప్పటికే పలు పోటీల్లో పాల్గొని గోవా,ఇండోర్‌లలో జరిగిన పోటీల్లో ప్రతిభ చాటారు.జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించే విద్యార్థులను ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని పలువురు కోరుతున్నారు.



# గంగపుత్రుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే

మిర్యాలగూడ, జనవరి 16 (ప్రభాతవార్త)

గంగపుత్ర సంఘం అధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గంగపుత్ర పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కందరబోయిన వీరరాజు, బుర్ర పుల్లయ్యల అధ్వర్యంలో అదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగపుత్రుల సమస్యలపై అన్ని విధాలుగా అదుకుంటానని, అందరికి అందుబాటులో ఉంటానన్నారు. మత్స్య సంపదను పెంపొందించడంలో గంగపుత్రులు చేస్తున్న సేవలను అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర ఉద్యోగు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సైదులుగంగపుత్ర, చరక శ్రీనివాస్, వడ్డెబోయిన శ్రీనివాస్, అంబటి వీరయ్య, అంబటి శ్రీనివాస్, వీరమళ్ల కృష్ణ, వెంకటేశ్వర్లు, రాము, అంజయ్య, మల్లయ్య, శివ, అనిల్, మనీప్రసాద్, యాదగిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా సామాగ్రిని అందజేసిన సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం జాల గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్రం క్రీడా ప్రాంగణానికి సంబంధించిన క్రీడా సామాగ్రి బ్యాట్లు వాలీబాల్ కీట్లు, టెన్నిస్ కిట్లు తదితర వస్తువులను యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. యువకులు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పొందుతారన్నారు. ఇట్టి కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, ఉపసర్పంచ్ గంధముల నరసింహులు, వార్డు సభ్యులు ఉద్రాజ్ సింగ్, పరమేశ్వర్ రెడ్డి, మొగిలి వెంకటయ్య, భగత్ సింగ్, శ్రావణ్, మండల బీజేపీ అధ్యక్షుడు కాయిత బాల్ రెడ్డి, కొన్యాల మల్లారెడ్డి, భీకాం సింగ్, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది కారోబార్ నర్సింలున్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

చింతలపాలెం జనవరి 16 (ప్రభాతవార్త)

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరిస్తూ కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో గ్రామస్థుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బజార్‌లో గ్రామ స్థులు సేద తీరేందుకు సిమెంట్ బెంచీలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. గ్రామప్రజలు ఐకమత్యంతో గ్రామాభివృద్ధికి తోడ్పడాలనారు. ఈ కార్యక్రమంలో కందుల వెంకటరెడ్డి, కందుల ముక్కంటిరెడ్డి, యరబోలు నారాయణరెడ్డి, యరబోలు కృష్ణారెడ్డి, యరబోలు శ్రీనివాసరెడ్డి, యరబోలు నాగిరెడ్డి, యరబోలు అంజిరెడ్డి, దొంగల సైదులు, పెండెంకృష్ణ, యరబోలు చెన్నారెడ్డి తదితరులున్నారు.



# సీతారామచంద్రస్వామి ఆలయంలో ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 16 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని వేణుగోపాలసీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళవారంతో ధనుర్మాస ఉత్సవాలు ముగిసాయి. ఈ సందర్భంగా దేవాలయంలోని గోదా రంగనాయకస్వామివారికి పవళింపుసేవ అత్యంత వైభవంగా కన్నులపండువగా నిర్వహించారు. అలాగే గోదాఅమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేసి హుజూర్‌నగర్ పురవీధుల్లో భక్తి శ్రద్ధలతో పల్లకీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అద్దాలమండపంను పూలతో సుందరంగా అలంకరించి పవళింపు సేవా కార్యక్రమాన్ని అర్చకులు శాస్రోక్త_ంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా స్థానాచార్యులు, కుటుంబసభ్యులు, అన్నమాచార్య భజనభక్తబృందం పాడిన మంగళ హారతులు భక్తులను ఎంతో రంజింపజేశాయి. తదుపరి నీరాజన మంత్రపుష్పములు, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులు శ్రీనివాసచార్యులు, మాజీ



సర్పంచ్ కోటా సూర్యప్రకాశరావు, కెవిఎన్.మూర్తి, గుండా రమేష్, బెల్లంకొండసైదులుగౌడ్, కామిశెట్టి నందయ్య, వంకాయల పద్మావతి, భారతమ్మ, ఆలయ అర ్చకులు రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## సకల సంపదిలిచ్చే సంక్రాంతి

*పెన్‌పహాడ్,16జనవరి,ప్రభాతవార్త:*

సకల సంపదిలిచ్చే సంక్రాంతి పండుగను మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు మూడు రోజులు ఆది, సోమ,మంగళవారాలలో భోగి, సంక్రాంతి,కనుమ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతిరోజు మహిళలు,యువతుల సంప్రదాయబద్ధంగా ముగ్గులు వేసి గొబ్బెమ్మలు, నవధాన్యాలు ఉంచారు. రంగురంగుల ముగ్గులతో వీధులన్ని హరివిల్లులా మారాయి.ఉద్యోగులు ,విద్యార్థులు సొంత గ్రామాలకు చేరకుని సంక్రాంతి సంబరాల్లో మునిగితేలారు. బంధుమిత్రులతో పల్లెలు మురిసిపోయాయి.ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని పాతజ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. గ్రామాల్లోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా గాలిపటాలను ఉత్సాహంగా ఎగురవేశారు.కనుమరోజు గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజా ప్రతినిధులతో, నాయకులు సంక్రాంతి వేడుకలలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## విడతలవారీగా సాగర్ నీరందించి మత్స్యసంపదను, పంటలను పరిరక్షించాలి

*నేరేడుచర్లటౌన్ జనవరి 16 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టు ప్రాంతమైన ఉమ్మడి నల్లగొండ జిల్లా సాగర్ ఆయకట్టుకు విడతలవారీగా సాగర్ నీరందించి మత్స్యసంపదను, ఆరుతడి, ఇతర పంటలను పరిరక్షించాలని సూర్యాపేట జిల్లా మత్స్యసహకార సంఘం ప్రమోటర్ పేరబోయిన వీరయ్య, రైతుసంఘం జిల్లా మాజీఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సుం కరి క్రాంతికుమార్, మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖరీఫ్‌లో సరైన వర్షాలులేక చెరువులలో నీటి సమస్య ఉన్న సమయంలో గత ప్రభుత్వం చెరువులు నింపేందుకు, పంటలను దక్కించుకునేందుకు విడతలవారీగా నీరందించి ఆదుకున్నారని, గత ప్రభుత్వం లక్షలరూపాయలు వెచ్చించి అనేక గ్రామాల్లో ఊరచెరువులకు మత్స్యసహకారసంఘం ద్వారా ఉచిత చేపపిల్లలు పంపిణీ చేయడంతోపాటు



స్వతహాగా కొనుగోలు చేసిన చేపపిల్లలు వేసి దాని మీద ఆధారపడి జీవించే వందలాది మత్స్యకారుల కుటుంబాలు మరోమూడు నెలలు చెరువుల్లో నీళ్ల సమృద్ధిగా ఉంటే చేప సంపద దక్కే అవకాశంఉందని ఇప్పటికే అడుగంటుతున్న నీటితో చేపలు మృత్యువాత పడుతున్నాయన్నారు.ఖరీఫ్‌లో నీరులేక కనీసం రబీలోనైనా ఆరుతడి పంటలు దక్కించుకుందామని వేసుకున్న రైతులు వరా ్షలు లేక బోర్లలో, చెరువుల్లో నీటి నిల్వలు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఇబ్బందులను గమనించి ప్రభుత్వం విడతలవారీగా నీటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వీరసైనికులకు ఘన సన్మానం

*నేరేడుచర్లటౌన్ జనవరి 16 ప్రభాతవార్త*



భారత సైనిక దినోత ్సవం సందర్భంగా నేరేడుచర్ల లయన్ ్సక్లబ్ ఆధ్వర్యంలో తమ ప్రాణాలను పణంగాపెట్టి దేశ రక్షణకోసం సరిహద్దుల్లో భ ద్రతా విధులు నిర్వహిస్తున్న సైనికులను సైనిక దినోత ్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్ ్సక్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్‌లు బట్టు మధు, సుందరి నాగయ్య, అధ్య క్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డిలు దేశరక్షణ కోసం అంతర్గత తీవ్రవాదులు, శ త్రుదేశాల మూకలనుండి కాపాడుతూ విధులు నిర్వహిస్తున్న ప్రతి సైనికుడికి లయన్ ్సక్లబ్ సెల్యూట్ చేసు_ందన్నారు. చైనాసరిహద్దు గల్వాన్‌లోయలో శత్రు మూకలతో జరిగిన యుద్ధంలో ప్రాణాలర్పించిన కల్నల్ సంతోష్‌బాబు, అమరసైనికులకు ఘన నివాళులర్పించారు. అనంతరం సైనికులుగా విధులు నిర్వహిస్తున్న నేరేడుచర్ల శివాజీనగర్‌కు చెందిన నూకపంగు సాయికుమార్, కల ్మల్‌చెరువుకు చెందిన వట్టె దశరథన్,పాలకీడు మండలం బెట్టెగూడెంకు చెందిన కట్టెబోయిన మల్లికార్జున్‌ల సేవలను కొనియాడుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, కార్యదర్శి జిలకర రామస్వామి, సభ్యులు గుండా సత్యనారాయణ, వల్లంశెట్ల రమేష్‌బాబు, ఎస్‌కె.యూసుఫ్, రాపోలు నవీన్, కుంటిగొర్ల సైదులు, విజయ్, గూడూరు చ ంద్రయ్య, వీరవెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సైదులుకు రూ.33 వేల ఆర్థిక సహాయం

*నేరేడుచర్లటౌన్ జనవరి 16 ప్రభాతవార్త*



నేరేడుచర్ల పట్టణానికి చెందిన వేపచేదు సైదులుకు సాయిసిరి సూపర్‌మార్కెట్ సౌజన్యంతో ఫోన్‌పే, గూగుల ్‌పే ద్వారా సేకరించిన రూ.39,328లను మంగళవారం అందజేశారు. వీధివ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న సైదులు కాలుకు ఇన్ఫెక్షన్ వచ్చి కాలు తీసివేయడంతో వారి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని సాయిసిరి సూ పర్‌మార్కెట్ యజమాని యారవ సురేష్ స్పందించి పలువురు దాతల నుంచి విరాళాలు సేకరించి సైదులుకు అందజేశారు. సైదులుకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యారవ శ్రీను, దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మాజీ సర ్పంచ్ సుంకర క్రాంతికుమార్, కొణతం అనిల్‌రెడ్డి, దేవులపల్లి శంకరాచారి, గజ ్జల కోటేశ్వరరావు, పొనుగోటి శ్రీనివాసరావు, చిగుర్ల సాయిరాజ్, జానీ, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాటికొండ జయంతి

*నేరేడుచర్లటౌన్ జనవరి 16 ప్రభాతవార్త*



స్వాతంత్ర సమరయోధుడు, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ తాటికొండ రామనర్సింహారెడ్డి జయంతిని మంగళవారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన రామనర్సింహారెడ్డి చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులరి ్పంచి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, మత్స్యసహకార సంఘం చైర్మన్ యామిని వీరయ ్య, నాయకులు కొణతం సత్యనారాయణరెడ్డి, చల్లా శ్రీలతరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, పిడమర్తి రాజు, భరత్, కొణతం సీతారాంరెడ్డి, మాల్యాద్రి, తాళ్ల సురేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నలబోలు నర్సిరెడ్డి, చంద్రయ్య, మచ్చ శ్రీను, కారపు వెంకటేశ్వర్లు, నాగరాజు, వెంకటయ్య, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, వెంకన్న, పాండునాయక్, లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, లయన్ ్స క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపానికి స్థలం కేటాయించాలి

*నేరేడుచర్లటౌన్ జనవరి 16 ప్రభాతవార్త*



దేశరక్షణ కోసం ప్రాణాలర్పించిన జవానులకు గుర్తింపుగా అమరవీరుల స్థూపం నిర్మించడానికి స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం స్థానిక తహసిల్దార్ సైదులుకు పట్టణ ప్రజల తరుపున వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సుంకర క్రాంతికుమార్, యారవ సురేష్, శంకర్, శ్రీను, రాంబాబు, అనిల్, గజ్జల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 2. పొగమంచుతో నిండిన భవనాలు

*నేరేడుచర్లటౌన్ జనవరి 16 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో మంగళవారం తెల్లవారుజామునుండి రహదారులు, వీధులు, భవనాలు పొగమంచుమయమైనాయి. దట్టమైన పొగమంచుతో ప్రజలు,వాహన చోదకులుఇబ ్బందులకు గురయా ్యరు. ఎదురెదురుగా వస్తున్న వాహనాలు పొగమంచులో కనిపించక వాహనచోదకులు అసౌకర్యానికి గురయ్యారు. తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే ప్రజలు పొగమంచులో వాకింగ్ చేశారు. వీధులు, భవనాలు పొగమంచుతో నిండి ఉండటం వలన విహార ప్రదేశంగా కనిపించింది. సంక్రాంతి పండుగలో భాగంగా 3వ రోజు కనుమ సందర్భంగా పొగమంచుతో నిండి ఉండటంతో అహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజలు ఆస్వాదించారు. పొగమంచుతో



ద్విచ క్ర వాహనచోదకులు వేగంగా వెళ్లలేకపోయారు. ప్రజలు తమ నిత్య కార్యక్రమాలు పొగమంచుతో ఆలస్యంగా ప్రారంభించారు.

# సానిటేషన్‌పై దృష్టి సారించండి. మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో

మంగళవారం మున్సిపల్ అధికారులు, సానిటేషన్ సిబ్బంది ఇతత్ర అధికారులతో చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, కమీషనర్ బి శ్రీనివాస్ ప్రత్యేక సానిటేషన్‌పై రివ్యూ సమావేశం నిర్వహించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ కూడా సానిటేషన్‌పై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని చైర్మన్ రాజేశ్వర్‌రావు హెచ్చరించారు. రాజకీయంగా ఒడదుడుకులు ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధంలేదని, ప్రజలకు ఎవరు అందించవల్సిన సేవలు వారు అందించాలని, అధేశించే వారు అందుబాటులో లేరని ఇష్టారాజ్యంగా వ్యవహరించరాదని చైర్మన్ రాజేశ్వర్‌రావు పలువురు సిబ్బందికి చురకలు అందించారు. 30వార్డుల పరిధిలో మురికి కాల్వలు, వీదులలో పెరుకుపోయిన తడిచెత్త, పొడిచెత్త ఎప్పటికప్పుడు ఎత్తి పారపోయడంలో జాప్యం జరుగుతున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇక వర్షాలు కురిసే కాలం పోయిందని, దోమలు వీరవిహారం చేస్తున్నాయని, దోమలు అరికట్టేందుకు సానిటేషన్ పనులు మరింత వేగవంతం చేయాలని చైర్మన్ రాజేశ్వర్‌రావు సిబ్బందికి



సూచించారు. దీనికి తోడు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను, మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టి టాక ఈనెల 30లోపు వందశాతం వసూలు కావాలని, దీనికి ఆయా క్షేత్ర పరిధిలో బిల్ కలెక్టర్లు పూర్తి బాధ్యత వహించవల్సి ఉంటుందని చైర్మన్ పేర్కొన్నారు. అన్ని వార్డులలో వాటర్ సప్లై, ప్రజలకు సరిపోయే విధంగా సరిపోతుందా...? ఎక్కడైన అవంతరాలు ఎదురౌతున్నయా..? చూసుకోవాలని ఎప్పటికప్పుడు చర్యలు గైకొనాలని చైర్మన్ రాజేశ్వర్‌రావు సిబ్బందిని ఆధేశించారు. ఈ సమవేశంలో మేనేజర్ భూపాల్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణిలతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లె బ్రతుకులో.. విషాదం నింపిన బోగి పండుగ..

### గుండెపోటుతో కొలాటం ఆడుతున్న మహిళ మృతి..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా ఆదివారం బోగి పండుగ తెలుగు రాష్ట్రాలలో సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న తరుణంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో బోగి పర్వదినంలో భాగంగా మహిళలంతా ఉదయం 10 గంటల ప్రాంతంలో కొలాటాలు అడుతూ, పాడిపంటలను అందిస్తున్న ప్రకృతి దేవుళ్లను ఆరాధిస్తూ, కొలాట ఆట, పాటలు ఆడుతున్న ఆ మహిళల్లో ఒక్కసారిగా ఆ పల్లె బ్రతుకులో విషాదం చోటుచేసుకుని, గుండెపోటుతో మహిళ రైతుకూలీ మృతి చెందిన సంఘటన ఆ గ్రామంలో విషాదాన్ని నింపింది. ఆ కొలాట ఆట, పాటల దృశ్యాలు సోషల్ మీడియా మాద్యమాలలో వైరల్ ఆవుతూ ఆడుతూ, పాడుతూ వచ్చిన ఆ మహిళ గుండెలు ఆగిపోయాయి. కల్వల గ్రామానికి చెందిన అంతడుపుల రాజమణి (47) అందరు మహిళలతో పాటు బోగి ఆటల్లో కొలాటం ఆడుతున్న వేళ ఒక్కసారిగా గుండెపోటు రావడంతో క్షణాలలో నేలపై కులపడిపోయింది. అక్కడ ఉన్న తోటి మహిళలు, గ్రామస్తులు హుటాహుటిన రాజమణిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికి రాజమణి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆ దుర్ఘటన తెలుసుకున్న రాజమణి భర్త సంపత్ కన్నీరు మున్నీరుగా





విలపిస్తూ కుప్పకూలిపోయాడు. మృతురాలు రాజమణికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రాజమణి మృతితో కల్వల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో గ్రామాలలో మహిళలు కొలాటాలు, బతుకమ్మ ఆటపాటలు అనేక పూర్వ పల్లె పదాలను, వైభోగాలను మరోమారు పునికిపుచ్చుకున్నారు. ఈ సంక్రాంతి పర్వదినాన ఈ సంఘటన జరగడంతో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఈ మహిళ మృతి ప్రచార మాద్యమాలలో అందరిని కంటతడి పెట్టిస్తుంది.

# విద్యుత్‌షాక్‌తో ఇళ్లు,5లక్షల నగదు, బంగారం దగ్ధం

### -బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్అర్

*కొత్తసామ్యతండా(మిర్యాలగూడ రూరల్,జనవరి 16 (ప్రభాతవార్త)*

విద్యుత్‌షాక్‌తో ఇళ్లు దగ్ధమైన సంఘటన మంగళవారం మిర్యాలగూడ మండలం పరిధిలోని కొత్తసామ్యతండాలో జరిగింది. గ్రామానికి చెందిన ధనావత్ హనుమానాయక్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాప్తించి ఇంట్లోని సామాగ్రితో పాటు దాచి ఉంచిన రూ.5లక్షల నగదు, 7తులాల బంగారం అగ్నికి అహుతి అయ్యాయి. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)బాధితులను పరామర్శించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అండగా ఉంటామన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన హనుమానాయక్‌ను ప్రభుత్వం పరంగా అదుకోవాలని స్థానిక సర్పంచ్ ధనావత్ సైదానాయక్ కోరారు.



# గంగపుత్రుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే

*మిర్యాలగూడ, జనవరి 16 ప్రభాతవార్త*



గంగపుత్ర సంఘం అధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గంగపుత్ర పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కందరబోయిన వీరరాజు, బుర్ర పుల్లయ్యల అధ్వర్యంలో అదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగపుత్రుల సమస్యలపై అన్ని విధాలుగా అదుకుంటానని, అందరికి అందుబాటులో ఉంటానన్నారు. మత్స్య సంపదను పెంపొందించడంలో గంగపుత్రులు చేస్తున్న సేవలను అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర ఉద్యోగు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సైదులుగంగపుత్ర, చరక శ్రీనివాస్, వడ్డెబోయిన శ్రీనివాస్, అంబటి వీరయ్య, అంబటి శ్రీనివాస్, వీరమళ్ల కృష్ణ, వెంకటేశ్వర్లు, రాము, అంజయ్య, మల్లయ్య, శివ, అనిల్, మనీప్రసాద్, యాదగిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లిలో రాములోరి అక్షింతల ఊరేగింపు, వితరణ..

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి సంక్రాంతి పండుగ రోజు అయోధ్య రాముని అక్షింతలు రావడంతో ఆ గ్రామంలోని రామాలయంలో భద్రపరిచి మంగళవారం గ్రామంలోని రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అనూష సతీష్ గౌడ్ తో పాటు నాయకులంతా పార్టీకతీతంగా పాల్గొని రామాలయంలో పూజారి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో డిజె సౌండ్స్‌తో ఊరేగింపుగా బయలుదేరి వాడవాడలా తిరుగుతూ అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేణుక ఐలయ్య, రమేష్, చేపూరి రాజు, అఖిల్, ఆకాష్, ప్రశాంత్, వెంకటేష్, శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరాళం.


*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో గ్రామస్థుల విరాళాలతో సుమారు 50 లక్షలతో నిర్మించతలపెట్టిన శివాలయానికి సోమవారం సంక్రాంతి పండుగ రోజున అదే గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి దంపతులు 51,116 రూపాయలను ఆలయ నిర్మాణ నిర్వాహకుడు గుడిపాటి రాజిరెడ్డికి అందజేశారు

# భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా సంక్రాంతి సంబరాలు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పండుగ శోభతో తెలుగు లోగిళ్ళు కళకళలాడాయి. సోమవారం సంక్రాంతి పండుగ పర్వదినం కావడంతో ఊరువాడ తెల్లవారు జామునే తెలుగింటి ఆడపడుచులు వాకిళ్ళలో రంగురంగుల ముగ్గులు వేస్తూ సందడి చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఉదయం నుండి చిన్నారులు సందడి చేయగా మన సంస్కృతి సాంప్రదా యాలను నేటి తరం పిల్లలకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేశారు. జమ్మికుంట పట్టణ, మండల వ్యాప్తంగాను ఆహ్లాదకర వాతావరణంలో సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. వేకువ జామునే ఇండ్ల ముందు కల్లాపి జల్లి, రంగురంగుల రంగవళ్ళులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. సంక్రాంతి శోభ ఉట్టిపడింది. మూడు రోజుల పండుగలో భాగంగా తొలిరోజు భోగభాగ్యాలు తెచ్చే భోగి పండుగను, సోమవారం సంక్రాంతి పండుగను, మంగళవారం కనుమ పండుగను ప్రజలు ఆట్టహాసంగా ఆనందంగా జరుపుకున్నారు.

# శ్రీఆంజనేయస్వామివారికి పూలదండ అలంకరణ, పూజాకార్యక్రమం

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 16 ప్రభాతవార్త**

బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆంజనేయస్వామివారికి మంగళవారం ఉదయం 9గంటలకు పంచామృత అభిషేకం, గంధ ిసింధూరం, పానకం వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణసహిత పూజాకార్యక్రమం, 11వ మంగళవారం సందర్భంగా క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయస్వామివారికి 12వ పూజా కార య క్రమాన్ని చేయించారు. కె.రామకృష్ణారావు మాధవి దంపతులు, సూర్యాపేటవారు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మన్ గండు సైదులు, అర చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, పరవస్తు శ్రీనివాసాచారి, మరియు మంగళవారం స్వామివారి నివేదనకు సహకరించిన భక్తులు గుడిపాటి సాయికృష్ణారెడ్డి రమ్య(యుఎస్ఏ), వేదుల శ్రీనాథ్, హనీలా విశ్వనాథ్ (ఆస్ట్రేలియా), పులిపాటి వెంకటేశ్వర్లు సుజాత మిర్యాలగూడ, పాశం శ్రీనివాసరావు, వరగాని రామకృష్ణ, చుండూరు వెంకటేశ్వర్లు, ముక్క



ప్రదీప్, అయిత శంభులింగం, పారేపల్లి శ్రీధర్, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, గుండు పూర్ణచంద్రరావు, కందగట్ల రామ్‌కుమార్, అద్దంకి రామారావు, ఆలయ సిబ్బంది, భక్తులు,భక్తురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటయోధుడు కాకి లక్ష్మారెడ్డి

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 16 ప్రభాతవార్త**

పేద బడుగు వర్గాల హక్కులకై తెలంగాణ సాయుధ పోరాటంలో నాటి పోరాడయోధుడు కాకి లక్ష్మారెడ్డి అని తెలంగాణ ఉద్యమకారుల నియోజకవర్గ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు దివంగత కాకి లక్ష్మారెడ్డి 5వ వర్ధంతి సభ మంగళవారం హుజూర్‌నగర్ మండలంలోని అమర్‌నగర్‌లోకామ్రేడ్ పరాబ్ అధ్యక్షతన జరిగింది. ఈ వర్ధంతిసభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంనుండి నక్సల్‌బరి ఉద్యమ వారసత్వంతో తెలంగాణలో జరిగిన గోదావరిలోయ ప్రతిఘటన పోరాటం దాకా జరిగిన ప్రతి ఉద్యమంలో తనదైన పాత్రను పోషించిన నిజమైన కమ్యూనిస్ట్ యోధుడు కామ్రేడ్ కాకి లక్ష్మా రెడ్డి అన్నారు. ఊహ తెలిసినప్పటినుండి తుది శ్వాస విడిచే వరకు ప్రజా విప్లవ ఉద్యమాలకే అంకితమైన నిస్వార్థ కమ్యూనిస్ట్ నాయకుడు లక్ష్మారెడ్డి అన్నారు. నమ్మిన విప్లవ సిద్ధాంతం, రాజకీయాలవైపే కుటుంబాన్ని నడిపిన ఆదర్శ నాయకుడు అన్నారు. కామ్రేడ్ కాకి లక్ష్మారెడ్డికి తెలంగాణ రెవిన్యూ, వ్యవసాయ అంశాలపైవిశేషమైన పట్టుఉందన్నారు. పంచరాయి, పోరంబోకు భూస్వాముల మిగులు భూములుతోపాటు తెలంగాణలో ప్రభుత్వ భూములను, సూర్యాపేటతోపాటు హుజూర్‌నగర్ ప్రాంతాలలో సర్వేనెంబర్లతోపాటు చెప్పగలిగే ఏకైక నాయకుడు కామ్రేడ్ కాకి లక్ష్మారెడ్డి అన్నారు. సూర్యాపేట, హుజూర్‌నగర్ ప్రాంతాలలో రైతుకూలీ సంఘం నాయకత వ్ంలో పేదలకు భూములు పంచడంలో నిర్విరామంగా కృషి చేసిన కమ్యూనిస్ట్ ఉద్యమకారుడు అన్నారు. సిపిఐ ఎంఎల్ పార్టీ అవసరాలరీత్యా కల్లో లిత ప్రాంతాలుగా ప్రకటించబడ్డ కరీంనగర్ జిల్లాకు ఆర్గనైజర్‌గా పంపిన ఎక్కడా వెనుకడుగు వేయకుండా పని చేశారన్నారు. వయసు, కుటుంబం గురించి ఆలోచించకుండా పార్టీ నిర్ణయాన్ని తు.చ తప్పకుండా అమలు చేయడం ఆయనకే సాధ్యమైందని అన్నారు. 70ఏళ్ల వయసులో పోలీస్ నిర భందాని న ఎదుర్కొని నిలబడ్డ నిజమైన కమ్యూనిస్ట్



యోధుడు, ఎన్ని కష్టాలు ఎదురైనా విప్లవ కమ్యూనిస్ట్ పార్టీవైపే తుదిశ్వాస వరకు ఆచరిస్తూ తన కుటుంబాన్ని ఆచరింపజేస్తూ కమ్యూనిస్ట్‌గానే జీవించిన ధన్యజీవి అన్నారు. నాటి తెలంగాణ సాయుధపోరాటంలో పాల్గొనని నకిలీ ఉద్యమకారులపై పోరాటం చేశాడు. నిజమైన తెలంగాణ సాయుధ పోరాట యోధులకు పెన్షన్ అందుతుందన్నారు. శ్రీకాకుళం తెలంగాణ సాయుధపోరాటయోధులు అయిన పంచాది నిర్మల కృష్ణమూర్తి కుటుంబవారసులైన మ నుమడు, కోడలు పంచాది నాగమణిలకు కామ్రేడ్ కాకి లక్ష్మారెడ్డి సంతాపసభలో వారి కుటుంబసభ్యులు ప్రకటించిన ఆర్థికసహాయం అందించమైనది. ప్రతిసంవత్స రం మాదిరి గానే అమరుల కుటుంబాలను గుర్తించి లక్ష్మారెడ్డి సంతాపసభ కార్యక్రమంలో తమకు చైతనైన ఆర్థిక సహాయం అందిస్తున్న కుటుంబసభ్యులకు సభకు హాజరైన నా యకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు కంబాల శ్రీనివాస్, కాకి భాస్కర్, కృష్ణమూర్తి, శ్రీను, చంద్రం, అజయ్, విజయ్, నాగ రాజు, ఎల్లయ్య, లక్ష్మారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరాముడి పల్లకి సేవ



**పెన్‌పహాడ్,16జనవరి,ప్రభాతవార్త:**

అయోధ్యలో ఈ నెల 22న రామ మందిర పున: ప్రారంభోత్స వం సందర్భంగా ఇప్పటికే అన్ని గ్రామాలకు శ్రీరాముడి పవిత్ర అక్షింతలను చేరవేసిన భక్త మండలి ఇటింటికీ పంపిణి చేశారు. అయోధ్యలో రోజువారిగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా మండల పరిధిలోనఆఇ లింగాల నరగామంలో సోమవారం గ్రంలో నిర్మించిన నాలుగు రామాలయాల్లో దీపాలు వెలిగించి శ్రీరాముని పల్లకిలో గ్రామంలోని పురవీధులగుండా రామనామ స్మరణ చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అదేవిదంగా ప్రతి రోజు రాత్రివేళల్లో భజన కార్యక్రమాలను భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన దొంగరి గోపి గ్రామంలో అయోధ్య అక్షింతను పంపిణి చేసిన 22మంది మహిళలకు చీరలను అందజేశారు. అదేవిదంగా గ్రామానికి చెందిన తాళ్లపల్లి మధు ప్రతి ఇంటికి జెండాలను ,కాషాయ వస్త్రాలను అందించారు. అంతకుముందు రోజు ఆలయాలను పరిశుద్దపరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ మామిడి వెంకన్న, మాజి ఎంపిపి నల్లపు రామానుజమ్మ శ్రీనివాస్, రామభక్త మండలి సభ్యులు మజ్జిగపు నర్సి రెడ్డి జకూరి భాగ్యమ్మ, దొంగరి గోవర్ధన్, దొంగరి గోపి,తాళ్లపల్లి మధు కళ్యాణి, దాచేపల్లి సుధాకర్ రానెమ్మ , ముదికొండ లక్ష్మి నరసయ్య గుండు వెంకటేశ్వర్లు, కేసరి శోభ రంగారెడ్డి, తీపిరిశెట్టి శ్రీదేవి,సుంకరి నారాయణ, ఎడవెల్లి నిర్మల, దొంగరి సులోచన, దొంగరి నిర్మల, మామిడి కృష్ణయ్య, మమతా నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయసిద్ధంగా సంక్రాంతి

**నేరేడుచర్లటౌన్ జనవరి 16 ప్రభాతవార్త**

తెలుగు పండుగలలో విశిష్టమైన సంక్రాంతి పండుగను నేరేడుచర్ల పట్టణం, మండలంలోని అత్యంత సాంప్రదాయసిద్దంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సంక్రాంతిపండుగలో భాగంగా సోమవారం పొంగల్, మంగళవారం కనుమ పండుగను వైభవంగా జరుపుకున్నారు. మహిళలు ముంగిళ్లలో వేకువజామున రంగురంగుల రంగవల్లులను వేశారు. వీధుల్లో గృహాల ముందు గంగిరెద్దుల విన్యాసాలు ప్రదర్శిస్తూ సందడి చేశాయి. పలుచోట్ల గాలిపటాలు ఎగురవేశారు. గృహాలలో సాంప్రదాయమైన పిండి వంటలు చేయడంతో ఘుమఘుమ వాసనలు వ్యాపించాయి. బంధువులు, సే నహితులు, కొత్త అల్లుళ్లు, ఆడపడుచులు సంక్రాంతి పండుగకు రావడంతోగృహాలు సందడిగా కనిపించాయి. పండుగ సందర్భంగా పలు దేవాలయాలను భక్తులు సందర్శించడంతో కోలాహలంగా కనిపించాయి. కుటుంబ సమేతంగా అత్యంత ఉల్లాసంగా, ఉత్సా హంగా మూడు రోజులపాటు సంక్రాంతి పండుగను జరుపుకున్నారు.






# జాన్‌పహాడ్ దర్గా ఉత్సవాలకు మంత్రి ఉత్తమ్‌కు ఆహ్వానం

**- ఆహ్వానపత్రిక అందజేసిన దర్గా నిర్వాహకులు, మైనార్టీ నాయకులు**

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 16 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని జాన్‌పహాడ్‌లో ఉన్న జాన్‌పహాడ్ సైదులుదర్గా ఉర్సు కు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా ఆహ్వానిస్తూ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికు జాన్‌పహాడ్ ముజావర్ సయ్యద్ జానీ, నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్, పీర్లచావిడి ముజాఫర్ షేక్ సైదాలుహుజూర్‌నగర్‌లోని మంత్రి కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్స వాల ఆహ్వానపత్రిక అందజేసి మంత్రి ఉత్తమ్‌కు,ఆయన సతీమణి కోదాడ ఎమె మ్మల్యే పద్మావతిరెడ్డికు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అష్రఫ్ అలీ, హనీఫ్, ఇతర మైనార్టీ నాయకులు ఉన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

**త్రిపురారం,16జనవరి,ప్రభాతవార్త:**



సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలుగా తెలుగు పండుగలు జరుపుకుంటారని ఎస్ఐ కైకూరి వీర శేఖర్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని కంపసాగర్ గ్రామంలో సామాజిక కార్యకర్త కొండ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగవల్లుల పోటీల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ 3రోజుల పండుగగా జరుపుకునే సంక్రాంతి వేడుకలను తెలుగుదనం ఉట్టిపడేలా తెలుగింటి ఆడపడుచులు రంగురంగుల రంగవల్లులతో పాటు పసందైన పిండివంటలు, మిఠాయి వంటకాలను చేసుకోవడం ఈ పండుగ ప్రతేకత అననఆనరు. పండుగలో భాగంగా భోగి,సంక్రాంతి, కనుమ పండుగల ప్రత్యేకతలను వివరించారు. అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్యతో కలిసి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లం సైదులు, నంద్యాల రంగారెడ్డి, నాగరాజు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పవళింపుసేవ, డోలోత్సవం

మేళ్లచెరువు జనవరి 16 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవా రం రాత్రి ధనుర్మాస ఉత్సవ ముగింపు కార్య క్రమాల్లో భాగంగా పవళింపుసేవ, డోలోత్సవం, సంక్రాంతి ప్రత్యేక అర్చనలు, భోగిపండ్లు, అనేక సం క్రాంతి ఉత్సవ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్య క్రమాలు వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం వితరణ, పల్లకీసేవలు అంగరంగ వైభవంగా జరిగాయి. కళ్యాణంరోజు, పవళింపుసేవ రోజున రెండురోజులు వేలాది మంది భక్తులకు భోజనం, అన్నప్రసాదం ఏర్పాటు చేసిన దాతలు సిద్ధం వెంకటరత్నం లక్ష్మీదేవి, ముదెం వెంకటరెడ్డి కోటేశ్వరమ్మ, రామలింగారెడ్డి ధనలక్ష్మి, అనుముల రామారావు విజయకుమారి, తాళ్లూరి సైదయ్య దుర్గమ్మ, మొగిలి కృష్ణయ్య కుమారి, బేత వీరనాగిరెడ్డి కల్పనలను ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్య క్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి,లం కెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసు దేవాచార్యులు, నరగిరినాధుని రాఘవాచార్యులు, లక్ష్మిన ర్సింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, మృత్యుంజయశర్మ, శివవిష్ణు వర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, సురేంద్రశర్మ, భారీ సంఖ్యలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.




## యాదవ విద్యావంతుల వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 16 ప్రభాతవార్త :



హుజూర్‌నగర్ పట్టణంలోని యాదవుల ఆరాధ్యదైవం గంగమ్మ గుడిలో యాదవ విద్యావంతుల వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ మంగళవారం చేశారు. ఈ కార్య క్రమంలో యాదవ విద్యావంతుల వేదిక వ్యవస్థాపకులు(ఫౌండర్) బొల్లం వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ యాదవులు ఐక్యతతో ఉండాలని, విద్యా సామాజికంగా, ఆర్థికంగా రాజకీయరంగంలో రాణించడానికి అందరు కృషి చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను ఆర్థికంగా ఉన్న యాదవసోదరులు ప్రోత్స హించాల ని, పేద యాదవ కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. హుజూర్‌నగర్‌లో యాదవకమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం యాదవులు అందరు పార్టీ లకతీతంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గొట్టె నాగరాజుయాదవ్, జక్కుల జయరామ్‌యాదవ్ కన్నెబోయిన రామకృష్ణయాదవ్, జడ అంజియాదవ్, యల్లావుల వీరయ్యయాదవ్, మఠంపల్లి అన్నదానసత్రం ప్రధాన కార్యదర్శి చింతకాయల శ్రీనివాస్‌యాదవ్, జంగిలి సోమయ్యయాదవ్, తెల్లబోయిన పుల్లయ్యయాదవ్, బట్టు సోమయ్యయాదవ్, కటారి లింగేష్‌యాదవ్, సోమయ్యయాదవ్, పిల్లి రవియాదవ్, గొల్లగోపు నాగరాజుయాదవ్, గొల్లగోపు వెంకన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలో గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రదానం

తిరుమలగిరి సాగర్, జనవరి 16, ప్రభాతవార్త:

నాయకునితండాలో నిర్వహించిన కబడ్డీ పోటీలో గెలుపొందిన జట్లకు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ బహుమతులను ప్రదానం చేశారు. మంగళవారం తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకునితండాలో సంక్రాంతి పండుగ, వివేకానంద జయంతి సందర్భంగా అదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ద్వితీయ గ్రామీణ స్థాయి కబడ్డీ ఛాంపియన్ లీగ్ 2024 నిర్వహించిన పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి రంగుండ్ల జట్టు రూ. 15016, షీల్డ్, ద్వితీయ బహుమతి నాయకునితండా జట్టు రూ. 12,016, షీల్డ్, తృతీయ బహుమతి నల్లమట్టుతండా జట్టు రూ. 7,016, షీల్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు మేరావత్ బిచ్చాలు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. క్రీడాకారులు అనేక దూర ప్రాంతాల నుంచి వచ్చి వారిలోని ప్రతిభను గుర్తించడంలో ఇది ఒక వేదిక అని పేర్కొన్నారు. గెలుపొందిన ప్రతి జట్లకు అయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ మేరావత్ పద్మ, మోతీనాయక్, తెలుగు యువత మండల అధ్యక్షులు సపావత్ రంగా



చౌహాన్, సేవానాయక్, తులస్య, అదర్శ యువజన సంఘం అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు బాలచందర్, కార్యదర్శి రమేష్, ఎంఆర్‌పీబీఎస్ ఫ్రెండ్స్ రంగా, రాయుడు, ప్రభు, హరి, రంగసాయి, శివా, నాగ, రఘు, రాజశేఖర్, రవీందర్, జీవిందర్, పాండు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా మకరజ్యోతి ప్రజ్వలన

మఠంపల్లి జనవరి 16 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా మఠంపల్లి అయ్యప్పస్వాముల కమిటి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని కనకదుర్గదేవి ఆలయంలో మకరజ్యోతి ప్రజ్వలన కార్యక్రమ ం కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో గణపతిపూజ, రక్షాబంధనం, అయ్యప్పస్వామికి అభిషేకాలు, నీరాజనమంత్రపుష్పాలు తదితర కార్యక్రమాలను అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తి గురుస్వామి, ముక్కపాటి సత్యనారాయణస్వామి శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం వివి ధ భక్తివిభావరి కార్యక్రమాలతో గ్రామంలో అయ్యప్పసా ్వములు గ్రామోత్సవ కార్యక్రమాన్ని కన్నులపండువగా వండువగా నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం అలయానికి చేరుకున్న అనంతరం ఆలయంలో మకరజ్యోతి



ప్రజ్వలన కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అయ్యప్పస్వామి కమిటీ సభ్యులు, భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు సన్మానం

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 16 ప్రభాతవార్త



మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహవేణుగోపాలస్వామి దేవాలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా హుజూర్‌నగర్ ప్రెస్‌క్లబ్ సభ్యులను ఆలయ ఈవో ఎంపి.లక్ష్మణ్‌రావు, చైర్మన్ గుండు సైదులు ఆధ్వర్యంలో అర్చకులు ముదుంబై హరీష్‌కుమారాచార్యులు ఆశీర్వచనాలు చేసి ఘనంగా శాలువా, గజమాలలతో సన్మానించారు. ముందుగా దేవాలయంలో జర్నలిస్ట్‌లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రసాదాల వితరణ చేసి దేవాలయ అభివృద్ధికి జర్నలిస్టులు అందిస్తున్న తోడ్పాటు పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉపశ్రీ, పట్టణ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు ఎస్.ఎం.రఫీ, కామళ్ల క్రాంతికుమార్, పండ్ల నాగరాజు, బెక్కం శ్రీనివాస్, జట్టి తేజస్, శివభిక్ష ం, వట్టికూటి మహేష్, నక్క నరేష్, ఆలయ పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

మేళ్లచెరువు జనవరి 16 ప్రభాతవార్త



స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా సిందూరంతో అలంకరణ, హనుమాచాలీసా పారాయణములు, తమలపాకులతో అర ్చనలు, పంచామృతాభిషేకములు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్‌శెట్టి రాజకుమార్, సుదర్శనం మో హనకృష్ణమాచార్యులు, కృష్ణ ప్రసాద్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జనవరి 16 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు.ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమఅర్చకులు శాస్త్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు,బదరీనారాయణాచార్యులు, లక్ష్మి నర్సిం హ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కెమికల్ రీఏజెంట్స్ కొనుగోలుపై విచారణ జరపాలి

- ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపూరి సూర్య

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ల్యాబ్‌లో ఉపయోగించే కెమికల్ రీజెంట్ల కొనుగోలుపై విచారణ జరపాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపూరి సూర్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో ల్యాబ్‌లో వాడే కెమికల్ రీఏజెంట్లను మెడికల్ కళాశాల ముఖ్య అధికారి కొంత మంది మెడికల్ కళాశాల ప్రొఫెసర్లతో కలిసి 30లక్షల రూపాయల కెమికల్స్ కొనుగోలు చేశారని, ఆ కొనుగోలు అవకతవకలు జరిగాయని సూర్య ఆరోపించారు. 30లక్షల విలువజేసే కెమికల్స్ కొనుగోలుకు టెండర్ పిలవాల్సి ఉండగా, ఎలాంటి టెండర్ లేకుండా కొంత మంది ప్రొఫెసర్లు వ్యతిరేకించిన తనకు



అనుకూలంగా ఉన్న ప్రొఫెసర్ల చేత సంతకాలు తీసుకొని ఈ కొనుగోలు పూర్తి చేయడం వెనుక ఖచ్చితంగా అవినీతి జరిగిందని, పూర్తి స్థాయిలో దీనిపై విచారణ చేస్తే లోపాలు బయట పడతాయని ఆయన ఆరోపించారు. ఈ అవినీతిపై ఎఐవైఎఫ్ జిల్లా కలెక్టర్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులను కలుస్తామని అన్నారు. వారు స్పందించి ఈ కొనుగోలుపై పూర్తి విచారణ జరపాలని సూర్య కోరారు.

## లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కెటిఆర్





తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నూతనంగా ప్రతిష్టించిన లక్ష్మీనర్సింహ స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే కెటిఆర్ దర్శించుకున్నారు. నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కెటిఆర్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తీరునహరి భానుమూర్తి కొడుకు వివాహం ఇటీవల జరుగగా, నూతన దంపతులను ఆశీర్వదించారు. కెటిఆర్ వెంట మాజీ ఎంపీ వినోద్ కుమార్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపిపి పడగల మానస, సర్పంచ్ అనిత, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, కందుకూరి రామగౌడ్, కట్ల రవి, రాపల్లి ఆనందం, కోడం సంధ్యారాణి, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

## బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానపత్రిక అందజేత

నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త



మండలంలోని శాపల్లి గ్రామంలో కొలువుదీరిని శ్రీ కమలాద్రి లక్ష్మీ నర్సింహ్మస్వామి దేవాలయంలో ఈ నెల 20 నుండి ప్రారంభకానున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ అర్చకులు యాదాద్రి మాజీ అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆహ్వానపత్రికను అందజేసి ఆహ్వానించారు. ఉత్సవాలకు తమ వంతు సహకారం తప్పక అందజేస్తామని ఆయన అన్నారు.కార్యక్రమంలో అర్చక బృందం, మండల నాయకులు సిద్దగోని స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త

ధనుర్మాసోత్స వాల ముగింపు సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో గోదా కళ్యాణం అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించబడినది.ఆదివారం సాయంకాలం ప్రదోష సమయంలో స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించచేసి కళ్యాణఘట్టాలను భక్తులకు వివరిస్తూ అర్చక బృందం ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాస్ గీతల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు,దాతల సహకారంలో ఆలయంలో అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ధనుర్మాసం సందర్భంగా దీక్షగా ప్రతి రోజు ఆలయానికి వచ్చి స్వామి అమ్మవార్లకు సేవలు చేసుకున్న భక్తులకు స్వామి వారి శుభాశీస్సులు కలగాలని వేద పండితులు ఆశస్సులను అందజేశారు.కార్యక్రమంలో అర్చకులు కారంపూడి కృష్ణమాచారి, నర్సింహ్మ చారి, పుర ప్రముఖులు, భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

మునగాల, జనవరి 16 ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మునగాల, మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా వచ్చిన ఆడపడుచులతో ఇళ్ల కళకళలాడాయి. పల్లె వాతావరణంలో సంక్రాంతి అనగానే ప్రజలు, రైతులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఇళ్లల్లోని పశువులను పూజించడం, తమ తమ వాకిళ్ల వద్ద మహిళలు ఆకర్షణీయమైన రంగవల్లులతో సందడి వాతావరణం నెలకొంది. పలు గ్రామాలో యూత్, పలు పార్టీల ఆధ్వర్యంలో ముగ్గుల, క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.

## శంకరమ్మకు నివాళులు అర్పించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త

మంగలంలోని గోపలాయిపల్లి గ్రామానికి చెందిన గోసుల శంకరమ్మ గుండెపోటుతో అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డితో కలిసి ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం, మాజీ ఎంపిటిసి మచ్చ ముత్యాలు, దార యాదయ్య, జాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

నార్కట్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త

అయోధ్య నుండి వచ్చిన బాల రాముని పాదాలను స్పృశించిన అక్షింతలను గ్రామాలలోని ప్రతి ఇంటికి అందజేసే కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాధవ యడవెల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సూర్యనగర్‌లో నెలవై ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు చేసిన అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేశారు.కార్యక్రమంలో రామభక్త హనుమ బృందం కర సేవకులు , భాషబోయిన అశోక్ యాదవ్, భరత్, పైళ్ల మహేందర్ , మోహన్ రెడ్డి, నర్సిరెడ్డి, భాషబోయిన కిరణ్, బీరవెల్లి ఆదిరెడ్డి, శంకర్ రెడ్డి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పచ్చగా ఉండవలసిన - పల్లె ప్రకృతి వనం ఎండుతున్నది

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన పల్లె ప్రకృతి వనం లక్షలు వెచ్చించి,మొక్కలు నాటారు.కానీ మొక్కల పెంచే బాధ్యతలు మరిచారు. అనడానికి ఇదే నిదర్శనం,లక్షల వెచ్చించి నాటారు.కానీ వాటి సంరక్షణ బాధ్యతను మరిచారు. అటుగా వెళుతున్న గ్రామస్తులు,ముక్కున వేలు వేసుకొని రాజుల సొమ్ము రాళ్లపాలు అనే చందంగా,ప్రజలు సొమ్మును గంగపాలు చేశారని గ్రామస్తులు వాపోతున్నారు. పాలకవర్గం,పంచాయతీ కార్మికుల నిర్లక్ష్యం వల్ల ఇలా జరుగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. తరహా మొక్కలు నాటడమే కానీ వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవడం లేదని,కొన్ని సంవత్సరాల నుండి చాలా మొక్కలు నాటారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇకనైనా పాలకవర్గం పంచాయతీ సిబ్బంది చొరవ తీసుకొని మిగిలి ఉన్న చెట్లను అయినా సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## రోడ్డుపై కేజీ విల్ వాహనాలుతో రోడ్లు ధ్వంసం

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం అబ్బాపూర్(నిమ్మపల్లి)కి చెందిన కేజీ విల్ ట్రాక్టర్ వ్యవసాయ పనుల నిమిత్తం తరచుగా బీటీ రోడ్డు పై ఎలాంటి సేఫ్టీ లేకుండా వెళ్తుంటాయి.ప్రతి పంటకు ఇలా లక్షలు వెచ్చించిన రోడ్లను ధ్వంసం చేస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ట్రాక్టర్ యజమాన్యాలపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. హెచ్చరిక బోర్డుల వరకే పరిమితం అవుతున్న అధికారులు,నాయకుల,నిర్లక్ష్యంతో లక్షలు వెచ్చించి పోసిన రోడ్లు ట్రాక్టర్ కేజ్ వీలు పోవడంతో గంగపాలు అవుతున్నాయి. ఇప్పటివరకు వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనరహం,ఇకనైనా నాయకులు సంబంధితశాఖ వారి స్పందించి ట్రాక్టర్ యజమానియాలకు అవగాహన కల్పిస్తూ,రోడ్లు ధ్వంసం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

## పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్ అప్పగింత

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద మేకల సరిత అనే మహిళ తన హ్యాండ్ బ్యాగ్‌ను పోగొట్టుకుంది. అయితే ఈ హ్యాండ్ బ్యాగ్ తురకల మద్దికుంట యువకులు కలవేణి మహేందర్, ముఖ్యర వేణులకు దొరకగా, ఆ హ్యాండ్ బ్యాగ్‌ను పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. దీంతో పెద్దపల్లి రెండవ ఎస్ఐ మల్లేష్ హ్యాండ్ బ్యాగ్ మేకల సరితదిగా గుర్తించి, ఆమెను పిలిపించి, ఆ యువకులు కలవేణి మహేందర్, ముఖ్యర వేణుల చేతుల మీదుగా పోగొట్టుకున్న బాధితురాలు సరితకు అప్పగించారు. కాగా హ్యాండ్ బాగ్‌లో 27వేల రూపాయల నగదు, రెండు చెక్కులు, 20వేల రూపాయల విలువగల సెల్‌ఫోన్ ఉన్నట్లు సరిత తెలిపింది. పోగొట్టుకున్న బ్యాగ్‌ను అప్పగించిన యువకులకు సరిత కృతజ్ఞతలు తెలుపగా, నిజాయితీని చాటుకున్న యువకులను ఎస్ఐ మల్లేష్ అభినందించారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తా

### సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్ వెల్లడి

**నడిగూడెం, జనవరి 16 ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తానని, గ్రామాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలన్నారు. అదే విధంగా ఆర్అండ్‌బి రోడ్ల మరమ్మత్తులు, మురుగు కాలువల నిర్మాణం, అంగన్‌వాడీ భవనాల మంజూరుకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు. గ్రామాల వారీగా నాయకులను అడిగి మంత్రి వివరాలను తీసుకున్నారు. అదే విధంగా ఎల్-34, 35, 36 ఎత్తిపోతల పథకాల పనితీరును సమీక్షించారు. లిఫ్టుల మరమ్మత్తులకు కూడా నిధులు మంజూరు చేయించి నిర్దేశించిన ఎకరాలకు నీరందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కల్వర్టుల నిర్మాణానికి నిధులు విడుదల చేయిస్తానన్నారు. అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏ గ్రామంలో సమస్యలున్నా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీను, దున్నా శ్రీను, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, గులాం మహ్మద్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.



## కాకునూరి ధనుష్‌గౌడ్ జాతీయ ఫుట్‌బాల్‌కు ఎంపిక

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 16 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణం పీర్లకొట్టం బజార్‌కు చెందిన అడ్వకేట్ కుక్కడపు సైదులు మనుమడు, మాజీ సైనికాధికారి కాకునూరి కృష్ణగౌడ్ లావణ్యల కుమారుడు మాస్టర్ ధనుష్ జార్ఖండ్ రాష్ట్రం రాంచీనగరంలో ఈనెల 17నుండి 21వరకు జరగబోయే జాతీయస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ అండర్-14 విభాగంలో తెలంగాణరాష్ట్రం తరుపున ఎంపికయా ్యరు. గతంలో ధనుష్ వివిధ రకాల టోర్నమెంట్‌లలో భాగంగా గోవా, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌లలో జరిగిన పోటీలలో పాల్గొన్నారు. ధనుష్ జాతీయ ఫుట్‌బాల్‌కు ఎంపికకావడం పట్ల తల్లిద ండ్రులు, స్థానికులు సంతోష ం వ్యక్తం చేస్తూ పిల్లలను విద్యారంగంతోపాటు క్రీడారంగంలో కూడా రాణించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని పేర్కొంటూ ధనుష్‌ను అభినందించారు.

## ప్రేమానురాగాలతో పల్లెలలో సంక్రాంతి సంబరాలు

### రాజకీయాలకతీతంగా అందరు కలిసి పండుగ జరుపుకోవాలి



**మునుగోడు జనవరి 16 ప్రభాతవార్త**

పట్టణాలలో కంటే పల్లెలలో ప్రజలు ప్రేమానురాగాలతో పల్లెలలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో జడ్‌పిటిసి నారబోయిన స్వరూపారాణి రవి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లక్ష్మి దంపతులు హాజరయ్యారు. ముగ్గులన్నింటినీ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి దంపతులు పరిశీలించి ప్రతి మహిళకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మిలు మాట్లాడుతూ మహిళలుభారీ సంఖ్యలో పాల్గొని పోటీపడుతూ సం క్రాంతి సంస్కృతులు తెలియజేసేలా ముగ్గులు వేశారన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో కల్చరల్ ప్రోగ్రామ్‌లుఏర్పాటు చేస్తామ న్నారు. పోటీలో గెలుపొందిన మహిళలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దంప తులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకులు నారబోయిన రవిముదిరాజ్, వివిధ గ్రామాలసర్పంచులు తాటి కొండ సంతోష్, సైదులు, జాల వెంకటేశ్వర్లు, జక్కుల శ్రీను యాదగిరి, మండలపార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, నాయకులు వేంరెడ్డి జితేందర్‌రెడ్డి, బూడిద లింగయ్యయాదవ్, పాల్వాయిచెన్నారెడ్డి, పందుల భాస్కర్, సాగర్ల లింగస్వామి, చెరుకుపల్లి వెంకన్న, మేకల ప్రమోద్‌రెడ్డి, పాలగోని ప్రకాశ్‌గౌడ్, బండారు మల్లేష్, బీసం విజయ్, పగిళ్ల నరేష్, ఎండి. అన్వర్, సునీల్, సులేమన్ పాల్గొన్నారు.

## స్వయంభు శివలింగమును దర్శించుకున్న హుజూర్‌నగర్ కోర్టు జడ్జి



**మేళ్లచెరువు జనవరి 16 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీసయంభు శివలింగమును మంగళవారం హుజూర్‌నగర్ కోర్ట్ న్యాయమూర్తి మారుతి ప్రసాద్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, పంచామృత అభిషేకముల పూజాకార్యక్రమా లలో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో న్యాయమూర్తి మారుతి ప్రసాద్‌ను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండా రెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, నాగిరెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, నాగెండ్ల భూపాల్‌రెడ్డితోపాటుపలువురు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్14 కబడ్డీ పోటీలకు చెరుకుపల్లి విద్యార్థులు

**డిండి, జనవరి 16, ప్రభాతవార్త**



ఈనెల 18వ తేదీ వరకు జనగామ జిల్లాకేంద్రంలో జరుగుతున్న ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి క్రీడల్లో చెరుకుపల్లి విద్యార్థులు నిఖిల్, నితిన్, మౌనిక పాల్గొని నల్గొండ జిల్లా జట్టును విజయపథంలో నిలిపారు. అబ్బాయిలలో నల్గొండ జిల్లా జట్టుకు నిఖిల్ కెప్టెన్‌గా వ్యవహరించటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపాల రాంరెడ్డి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లెనిన్‌బాబు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు చేరకుపల్లి స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## మండలానికి చేరకున్న ఎస్సారెస్పీ నీరు



**మోతే, 16జనవరి, ప్రభాతవార్త:**

రాఘవపురం స్టేజివద్దకు ఎస్సారెస్సీ కెనాల్ ద్వారా నీరు రావడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. కాలువ ద్వారా చెరువులు, కుంటలు నింపడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నీరు రాకతో మండలంలో త్రాగు, సాగు నీటి కష్టాలు తీరనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సిరికొండ గ్రామశాఖ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి, యాట సైదులు, ఉప సర్పంచ్ బొర్ర మధు, గుణగంటి రంగయ్య, మాకరబోయిన సైదులు, శాతరాజు పల్లి ఉప్పయ్య, నందిగామ రామ్‌రెడ్డి, అలావత్ స్వామి, బానోత్ చంద్రునాయక్, లచ్చిరామ్ , లింగయ్య, ఉపేందర్, శీను, బొడ్డు వెంకన్న, గౌనిగోపాల్, మండల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సాకారం కాని సొంతింటి కల





### పట్టాలు ఇచ్చారు .. లేవట్ మరిచారు

**ఆలేరు, జనవరి 16, ప్రభాతవార్త :**

దశబ్దాలుగా సొంతింటి కోసం ఎదురుచూసిన పేదల ఆశలు కళలుగా మారుతున్నాయి. దశాబ్దాల కాలంగా పేదల డిమాండ్ మేరకు ఇళ్ళ పట్టాలు అందజేసిన అధికారులు ప్లాట్లను చూపడంలో నిర్లక్ష్యం వీడడం లేదు. దీంతో పేదల సొంతింటి కల నెరవేరని ధైర్యం ఆలేరు పురపాలికలోని బహదురుపేటలో నెలకొంది. లే అవుట్ చేసి ప్లాటులు చూపిస్తే అప్పు చేసైనా సొంత ఇంటిని నిర్మించుకుంటామని అధికారులు, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. బహద్దురుపేట ఆలేరు మండలంలో 2019 వరకు గ్రామపంచాయతీగా ఉండేది. 2020 సంవత్సరంలో ఆలేరు మున్సిపాలిటీగా ఏర్పడగా బహద్దురుపేటను మున్సిపాలిటీలో విలీనం చేశారు. అప్పటి నుండి బహద్దురుపేట వాసులకు ఏదో ఒక రూపంలో కష్టాలు తప్పడం లేదు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి, మరియు ఆలేరు రెవెన్యూ అధికారులతో కలిసి బహదూర్‌పేటలోని 71,75 సర్వే నెంబర్‌లో 60 మంది అర్హులైన లబ్ధిదారులకు రెండు విడతలుగా పట్టాలు పంపినీ ప్రకటించారు. ఎన్నికల కోడ్ వస్తుందన్న కారణంగా ఆ సర్వే నెంబర్‌లో కంపచెట్లు, పిచ్చి మొక్కలు తొలగించకుండానే పట్టాలు పంపిణీ చేశారు. లే అవుట్ ప్రకారం ప్లాట్లను చూపకపోవడంతో తమ తమ ప్లాట్లు ఎక్కడున్నాయో తెలియడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

### తమ ప్లాట్లను చూపితే

తమకు పంపిణీ చేసిన ప్లాట్లను చూపితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ నిర్మాణానికి రూ. 5లక్షలు ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇల్లుతో సొంతింటి కలనెరవేర్చుకుంటామని లబ్ధిదారులు అంటున్నారు. రెవెన్యూ, పురపాలక అధికారులు సత్వరమే స్పందించి లే అవుట్ ప్రకారం ప్లాట్లను చూపాలని డిమాండ్ చేస్తున్నారు.